ది క్రైమ్ న్యూస్
Crime News
తెలుగు దినపత్రిక
గురువారం, అక్టోబర్ 16, 2025 | సంపుటి - 20 | సంచిక 36 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## అలనాటి గాయని రావు
# బాలసరస్వతి దేవి అస్తమయం

### అనేక చిత్రాల్లో పాటలు పాడిన ఘనత ఆమెది



హైదరాబాద్ : అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి (97) అనారోగ్యంతో హైదరాబాద్ మణికొండలోని స్వగృహంలో బుధవారం ఉదయం 8 గంటలకు తుదిశ్వాస విడిచారు. 1928 ఆగస్ట్ 29న జన్మించిన రావు బాలసరస్వతి గొంతు ఆకాశవాణి సంగీత కార్యక్రమాలతో తెలుగు వారికి సుపరిచితం. ఆకాశవాణి కార్యక్రమంతో తెలుగు వారికి పరిచయమయ్యారు. 'సతీ అనసూయ' చిత్రంలో తొలి పాటను ఆలపించారు. మిగతా 2లో



## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

ఖరారు చేసిన బిజెపి అధిష్టానం

హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటిం చింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్ర నాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్ రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2



## శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

రూ.13, 400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఎక్స్ వేదికగా మోదీ తెలుగులో ట్వీట్

న్యూఢిల్లీ : ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో గురువారం పర్యటించనున్నారు. 2



## కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

స్కూటీని ఢీకొన్న టిప్పర్... నలుగురు దుర్మరణం

కామారెడ్డి : తెలంగాణ లోని కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించారు.. వారిలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. 2లో



2

## అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం

ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ వెల్లడి

బెంగళూరు : అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటు న్నామని ఇస్రో చైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు.

## పదేళ్ల అభివృద్ధికి..
# అరాచకానికి మధ్య పోరు

### జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్‌లో పాల్గొన్న కెటిఆర్
### జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్



జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగు తున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు.

హైదరాబాద్ : జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు. ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తున్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని..ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి మిగతా 2లో



## మంత్రి శ్రీధర్ బాబుకు
# అరుదైన గౌరవం

### ఆస్ బయోటెక్ సదస్సుకు ఆహ్వానం

హైదరాబాద్ : తెలంగాణ ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. లైఫ్ సైన్సెస్ రంగంలో 'ఆసియా-పసిఫిక్' ప్రాంతంలో ప్రతిష్టాత్మకంగా పరిగణించే 'ఆస్‌బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో ఆయన కీలకోపన్యాసం చేయనున్నారు. ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ ఈ మేరకు ఆహ్వానం పలికారు. దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం గమనార్హం. ఈ నెల 21 నుంచి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో సదస్సు జరగనుంది. ఈ రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగించ నున్నారు. తెలంగాణలో ఈ రంగంలో అనుకూలతలు, అవకాశాలపై మాట్లాడ నున్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు తీసుకొచ్చే అవకాశం ఆయనకు దక్కింది.



## బిసి ఐకాస ధర్నాకు
# సంపూర్ణ మద్దతు

### కాంగ్రెస్ ప్రయత్నంతో రిజర్వేషన్లు రావు
### రేవంత్ ప్రయత్నాల్లో చిత్తశుద్ధి లేదు
### పార్లమెంటులో బిల్లు పెడితేనే సాధ్యం
### బిజెపి, కాంగ్రెస్ పార్టీలతోనే ఇది సాకారం
### కృష్ణయ్యకు స్పష్టం చేసిన కెటిఆర్

హైదరాబాద్ : బీసీ ఐకాస ధర్నాకు భారత రాష్ట్ర సమితి నైతిక మద్దతు ఉంటుందని కేటీఆర్ తెలిపారు. బీసీ-ఐకాస ఆధ్వర్యంలో 'బంద్ ఫర్ జస్టిస్' పేరిట ఈనెల 18న తలపెట్టిన రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతూ ఆర్.కృష్ణయ్య, కమిటీ ప్రతినిధులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలో ఉన్నప్పుడు బీసీల కోసం కేసీఆర్ ఎన్నో చేశారు. బీసీలకు లాభం జరగాలంటే పార్లమెంటులో బిల్లు చేయాలి. అసెంబ్లీలో చేసి నెపాన్ని ఇతరులపై నెట్టడం సమంజసం కాదు. బీసీల విషయంలో కాంగ్రెస్‌ది చిత్తశుద్ధి లేని శివపూజ. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు మాత్రమే సరిపోతాయా? రాజకీయ రిజర్వేషన్లతోపాటు మిగతా 2లో



## మావోయిస్టులకు
# వరుస దెబ్బలు

### సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల
### అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
### నేడు ఛత్తీస్ గడ్ సిఎం ముందు లొంగిపోతారని ప్రచారం
### సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు

నాగపూర్/హైదరాబాద్ : ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే..లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మిగతా 2లో



3

పుట్టెడు దుఖంలో ఉన్న
## ఆడబిడ్డను అవమానిస్తారా

మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడుతారా

చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే

కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు

మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు

## రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

4 పార్కులకు విముక్తి కలిగించినట్లు వెల్లడి 2

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ : భారతదేశపు సెమీ-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా 2



## నేను నా తొవ్వ
# వెతుక్కుంటున్నా

### ప్రజల వద్దకే వెళ్లి వారినే అడుగుతా
### ప్రజల్లో మమేకం కావడం ద్వారా దారివేస్తా
### జాగృతి జనం బాట చేపట్టిన కవిత
### పోస్టర్ ఆవిష్కరణలో సంచలన విషయాలు వెల్లడి

హైదరాబాద్, అక్టోబర్15 : జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఓ రకంగా ప్రత్యామ్నాయ రాజకీయ వేదికగా జాగృతిని తీసుకుని వెళ్లే ప్రయత్నంలో ఉన్నారు. అలాగే ఇది బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా చేస్తున్న దండయాత్రగానే చూడాలి. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని చెప్పారు. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. మిగతా 2లో

## మోడీ పర్యటనను
# విజయవంతం చేద్దాం



### డబుల్ ఇంజిన్ సర్కార్‌తో రాష్ట్రానికి ప్రయోజనాలు
### ఉమ్మడి కర్నూలు జిల్లా కూటమి నేతలతో బాబు టెలి కాన్ఫరెన్స్
### ప్రతి ఒక్కరూ బాధ్యతగా పర్యటను విజయం చేయాలని పిలుపు

అమరావతి : ప్రధాని మోడీ ఒకరోజు పర్యటనను విజయ వంతం చేయాలని కూటమి నేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ శ్రీశైలం, కర్నూలు పర్యటనలను గ్రాండ్ సక్సెస్ చేద్దామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి అనేక ప్రయోజనాలు చేకూరుతున్నాయని తెలిపారు. ఏపీలో గురువారం ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లా కూటమి ఎంపీలు, ఎమ్మెల్యేలు మిగతా 2లో

# జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. అంతకు ముందు జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. దీంతో ఈ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. తాజాగా ఉప ఎన్నిక పోలింగ్‌కు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఆ క్రమంలో మాగంటి గోపినాథ్ భార్య సునీతను బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థిగా బరిలో దింపింది. అలాగే నవీన్ యాదవ్ పేరును కాంగ్రెస్ ఖరారు చేసింది. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగనుంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

# బిసి ఐకాస ధర్నాకు సంపూర్ణ మద్దతు

అన్ని రకాలుగా మేలు జరగాలి. ధర్నాకు మద్దతు ఇస్తామంటున్న భాజపానే బిల్లు పెడితే అయిపోతుంది కదా అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ఉద్యమం మాదిరే, సమస్యను ఢిల్లీ దాకా తీసుకువెళ్లి తెలంగాణ సాధించుకున్నట్లుగానే బీసీ రిజర్వేషన్లను సాధించుకుందాం. 18వ తేదీన బీసీ సంఘాలు నిర్వహించే బంద్‌కు మా పార్టీ మద్దతు ఇస్తుంది అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రయత్నం మంచిది కాదు అని కేటీఆర్ హితవు పలికారు. పూటకో మాటతో బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2004లో ఆర్ కృష్ణయ్యను తీసుకొని ప్రధానమంత్రి దగ్గరకి వెళ్లి కేసీఆర్ మూడు విషయాలు చెప్పారు. ఒకటి దేశంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ పెట్టాలి, రెండు జనాభాకి అనుగుణంగా రాష్ట్రాలకు రిజర్వేషన్లు పెంచుకునే వెసులుబాటు కల్పించాలి, మూడు చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు కావాలని కేసీఆర్ అడిగారు. భారత దేశ స్థాయిలో ఈ మూడు అంశాల మీద మాట్లాడిన మొట్టమొదటి నాయకుడు కేసీఆర్ అని కేటీఆర్ గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లపైన మా పార్టీ విధానాన్ని చాలా స్పష్టంగా మా పార్టీ చెప్పింది. గతంలో శాసనసభలో రెండుసార్లు రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపించింది. కానీ కాంగ్రెస్ పార్టీ లెక్క ప్రచారం చేసుకోలేదు. కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా రిజర్వేషన్లు పెడతామని శాసనసభలో చెప్పినప్పుడు మేము ఆ పార్టీ తరపున మద్దతు ఇచ్చాము. బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన అంశంలో కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తున్న తీరు మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్ల పైన ఐదు రకాలుగా మాట్లాడుతోంది. రాజ్యాంగ సవరణ ద్వారా, పార్టీ తరపున రిజర్వేషన్లు ఇస్తామని, ఆర్డినెన్స్ ద్వారా, బిల్లు ద్వారా, మరోసారి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాతనే బీసీ రిజర్వేషన్లు వస్తాయని చెప్పారు. ఇన్ని రకాలుగా మాటలు మార్చిన కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని మేము తప్పకుండా ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నన్ని రోజులు, ఆయన నాయకత్వంలో రానే రావు. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచి బలహీన వర్గాలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేదాకా నిలదీస్తూనే ఉంటాము. బీసీ డిక్లరేషన్లు ఇస్తామని చెప్పిన లక్ష కోట్ల బడ్జెట్ నుంచి మొదలుకొని బీసీ సబ్‌ఎ÷-లాన్ వంటి హామీలపైన నిలదీస్తూనే ఉంటాము. కాంగ్రెస్ తెచ్చిన 42 శాతం రిజర్వేషన్ కేవలం స్థానిక సంస్థల కోసం తీసుకువచ్చారు కానీ, విద్య, ఉపాధికి సంబంధించిన రిజర్వేషన్ల వాటా మిగిలిన అన్ని రంగాల్లో రావాల్సిన అవసరం ఉన్నది. కాంట్రాక్టులనుంచి మొదలుకొని అన్నింటికి సంబంధించిన వాటిలో 42 శాతం వాటా రావాలి అని బీసీ సమాజం డిమాండ్ చేయాలి అని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ పార్టీ చేతిలో ఉన్నటువంటి కార్యక్రమాల అమలుపైన మనం నిలదీయాల్సిన అవసరం ఉన్నది. బీసీ సంఘాలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నిటి పైన నిలదీయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. విద్య, ఉపాధి వంటి 42 శాతం రిజర్వేషన్ అన్ని రంగాల్లో గనక ఇస్తే లక్షల మంది బీసీ బిడ్డలకు లాభం జరుగుతుంది. బీసీ రిజర్వేషన్ల అంశంలో చిత్తశుద్ధి లేని శివపూజలాంటివి. రేవంత్ రెడ్డికి బీసీల అంశంలో ఎలాంటి చిత్తశుద్ధి లేదు. రాహుల్ గాంధీ, మోదీ ఇద్దరూ కలిసి ఒక్క మాట అంటే ఒక్క నిమిషంలో బీసీ రిజర్వేషన్ల అంశం తేలిపోతుంది. ఇండియా, ఎన్డీఏ రెండు కూటములు కలిస్తే బీసీ రిజర్వేషన్ బిల్లు వెంటనే చట్టంగా మారుతుందన్నారు. పార్లమెంటులో బిల్లు పెడితే కచ్చితంగా బీసీ రిజర్వేషన్ల కోసం బలమైన ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆర్.కృష్ణయ్య తెలిపారు. ప్రజా ఉద్యమాలు బలంగా జరిగితేనే ప్రభుత్వాలు, పార్టీలు స్పందిస్తాయన్నారు. 'ఎస్సీ వర్గీకరణ కోసం ఉద్యమం దశాబ్దాలు నడిచింది. అన్నాదమ్ముల మధ్య వాటాలు ఎప్పటికైనా పంచాల్సిందే. బీసీలకు రిజర్వేషన్లు పెంచడం ఎప్పటికైనా తప్పదు. ప్రజల మధ్య విభేదాలు పెరగకముందే సామరస్యంగా పరిష్కరించాలి. బీసీ రిజర్వేషన్ల కోసం అన్ని పార్టీలు సహకరించాలి' అని పిలుపునిచ్చారు.

## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా

అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు. కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని..సామాజిక తెలంగాణ సాధించుకోలేక పోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు. 'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు.

# పదేళ్ల అభివృద్ధికి.. అరాచకానికి మధ్య పోరు

రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు. మరోసారి రాష్ట్రంలో గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని.. అన్ని వర్గాల మద్దతుతో, అండతో మా పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నారన్నారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మా పార్టీ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో ప్రతి ఒక్కరికి, నియోజకవర్గానికి విశేషమైన సేవలు అందించిన నాయకుడు గోపీనాథ్ అన్నారు. హైదరాబాద్ నగరంలో అన్ని నియోజకవర్గాల్లో మా పార్టీ గెలుపొందిందంటే, అప్పటి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన గోపీనాథ్ కృషి కూడా ఉందని.. గోపీనాథ్ అకాల మరణంతో బాధపడుతున్న కుటుంబాన్ని అందరూ ఆదుకోవాలని పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ నిర్ణయించి, ఆయన సతీమణి సునీత గోపీనాథ్ గారికి టికెట్ కేటాయించడం జరిగిందన్నారు. సునీతకు సహాయం కోసం పార్టీ కీలక నాయకులంతా పనిచేయాలని కేసీఆర్ ఆదేశించారని.. అందరి ఆశీర్వాదాలతో సునీత ఎన్నికల్లో గెలువబోతున్నారని కేటీఆర్ స్పష్టం చేశారు.

# అలనాటి గాయని రావు బాలసరస్వతి దేవి అస్తమయం

తెలుగు, తమిళ, కన్నడ, హిందీతో పాటు పలు భాషల్లో 2000కు పైగా పాటలు పాడారు. బాల సరస్వతి అసలు పేరు సరస్వతిదేవి. చిన్నప్పటి నుంచే పాటలు పాడడంతో అందరూ ఆమెను బాలసరస్వతి అని పిలిచారు. దీంతో ఆమెకు బాలసరస్వతిగా గుర్తింపు వచ్చింది. 'సతీఅనసూయ ధ్రువవిజయం' అనే చిన్నపిల్లలు నటించిన సినిమాలో గంగ పాత్రలో బాల సరస్వతి కనిపించారు. తల్లిదండ్రులకు ఇష్టం లేకపోవడంతో పాటు నటనపై ఆసక్తి లేకపోవడంతో ఆ తర్వాత అవకాశాలు వదులుకున్నారు. సినిమాలలో తొలి నేపథ్య గాయనిగానూ ఆమె ఎంతో పేరు తెచ్చుకున్నారు. 'స్వప్నసుందరి, పిచ్చిపుల్లయ్య, పెళ్ళిసందడి, శాంతి, షావుకారు, దేవదాసు, లైలా మజ్ను, భాగ్యలక్ష్మి, మంచి మనసుకు మంచి రోజులు' తదితర చిత్రాల్లో ఘంటసాల, ఏ.ఎం.రాజా, సౌందర్‌రాజన్, పిఠాపురం నాగేశ్వరరావు, జిక్కి, ఏ.పి. కోమల లాంటి వారితో కలిసి ఆమె పాటలు పాడారు. రావు బాల సరస్వతి అసలు పేరు సరస్వతి. తల్లి తండ్రుల పేర్లు విశాలాక్షి, కావేటి పార్థసారథి. ఆమె తండ్రి గాయకులు, ప్రధానంగా వీణ, సితారు వాయించేవారు. చెన్నై లో కొంత కాలం ఉండి అనంతరం గుంటూరుకి మారారు. ఆలకూరు సుబ్బయ్య వద్ద బాల సరస్వతి 1939లో కర్ణాటక సంగీతం మూడు సంవత్సరాలు అభ్యసించారు. ఆపైన బాల సరస్వతిని ఆమె తండ్రి ముంబై తీసుకెళ్ళి, హిందుస్తానీ సంగీత ప్రముఖులైన ఖేల్కర్, సినీ సంగీత దర్శకులు వసంత్ దేశాయ్ వద్ద అభ్యాసం చేయించారు. అలానే మద్రాసులో పిచ్చుమణి అయ్యర్ దగ్గర ఆమె వీణ నేర్చుకున్నారు. సి. పుల్లయ్య దర్శకత్వం వహించిన 'సతీ అనసూయ'లో రావు బాలసరస్వతి గంగ వేషం వేశారు. ఆ యూనిట్ లో ఆమె చిన్నపిల్ల. దానికి ఆకుల నరసింహారావు సంగీత దర్శకులు. చిన్నప్పుడు పాటలు పాడటానికి వెళ్ళినప్పుడు ఆమెను బేబీ సరస్వతి అని పిలిచేవారు. ఆ తర్వాత బాల సరస్వతి అనడం మొదలు పెట్టారు. అదే చివరకు ఆమె పేరు అయిపోయింది. బాల సరస్వతి సుమారు 12 సినిమాలలో బాల నటిగా కనిపించారు. 1943లో ప్లే బ్యాక్ కొత్తగా వచ్చింది. దానికి ముందు ఎవరి పాటలు వారే పాడుకునే వారు. ఆ సమయంలో భాగ్యలక్ష్మి సినిమాకు మొట్టమొదటగా ప్లే బ్యాక్ పాడారు బాల సరస్వతి. పెద్దాయక ఆమె తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషా చిత్రాలలో పాటలు పాడారు. ముఖ్యంగా శ్రీశ్రీ, ఆరుద్ర, కొసరాజు, కృష్ణశాస్త్రి రాసిన పాటలను ఆమె ఎక్కువగా పాడారు. కోలంక జమీందారీకి చెందిన రాజారావు ప్రద్యుమ్న కృష్ణ మహీపతి సూర్యారావు ఆమెను 1944లో వివాహమాడారు. జమీందారీ కట్టుబాట్ల వల్ల, నటిగా సినిమాల్లో పాల్గొనడం తగ్గించారు. రాను రాను సినీ నేపథ్య గాయనిగా ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకోవాల్సి వచ్చింది. అయితే ఆమె ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ఎన్నో లలిత గీతాలు ఆలపించారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ మొదలైన దక్షిణ భారత భాషల్లో సైతం ఎన్నో పాటలు పాడారు. 1974లో విజయనిర్మల దర్శకత్వం వహించిన 'సంఘం చెక్కిన శిల్పాలు' చిత్రంలో ఆమె పాట పాడారు. అదే సమయంలో సి. నారాయణరెడ్డి రాసిన మీరా భజన్స్ నూ గానం చేశారు. అష్టపదులు, తరంగాలు, జావళీలు, తెలుగు మీరా భజనలు, లలిత గీతాలను సాలూరి హనుమంతరావు, సాలూరి రాజేశ్వర రావు, రమేష్ నాయుడు, బాలాంత్రపు రజనీకాంత రావు, పెండ్యాల నాగేశ్వర రావు మొదలైన ప్రముఖ సంగీత కర్తల నిర్దేశకత్వంలో ఆమె పాడగా, ఆకాశవాణిలో అవి ప్రసారమయ్యాయి. సాలూరి రాజేశ్వరరావు తో పాడిన ప్రైవేటు గీతాల ఆల్బమ్స్ బాగా ప్రాచుర్యం పొందాయి. రావు బాలసరస్వతికి ఎన్నో ప్రతిష్ఠాత్మక అవార్డులు వచ్చాయి. రామినేని ఫౌండేషన్, అజో విభో కందాళం ఫౌండేషన్, పాలగుమ్మి విశ్వనాథం స్మారక పురస్కారం ఇలా అనేక అవార్డులు లభించాయి.

# అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిష ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచు కున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్ఠాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

# మావోయిస్టులకు వరుస దెబ్బలు

మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి. మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. మల్లోజులపై రూ.6 కోట్ల రివార్డు ఉన్నట్లు గడ్చిరోలి పోలీసులు ప్రకటించారు. ఇదిలావుంటే ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా దళాల నిరంతర ఆపరేషన్‌తో మావోయిస్టులు పెద్దఎత్తున లొంగిపోతున్నారు. సుక్మా జిల్లాలో బుధవారం ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకెర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

# కామారెడ్డి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

ఈ ఘోర ప్రమాదం కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామం స్టేజి వద్ద జాతీయ రహదారిపై జరిగింది. రాంగ్ రూట్లో వచ్చిన టిప్పర్ లారీ.. ఎలక్ట్రికల్ స్కూటీని ఢీకొట్టింది.. దీంతో స్కూటీపై ప్రయాణిస్తున్న నలుగురు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి నుంచి భిక్కనూరు వైపు వస్తున్న స్కూటీని.. రాంగ్ రూట్లో వస్తున్న టిప్పర్ ఢీకొట్టింది. స్కూటీపై ఇద్దరు చిన్నారులతో కలిసి తల్లి.. తాత వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఘటనాస్థలంలోనే ఆరేళ్ల బాలుడు, తల్లి మృతిచెందారు. తాత, నాలుగేళ్ల చిన్నారికి తీవ్రగాయాలయ్యాయి.. వెంటనే వారిని ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ వారు కూడా చనిపోయారు. మృతి చెందిన వారు కిషన్(53), జస్లిన్ (29), జోయల్ ప్రకాష్ (04), జోయల్ జద్సన్ (05 నెలల బాబు) గా గుర్తించారు. మృతి చెందిన వారు తాత, తల్లి, ఇద్దరు కుమారులుగా పోలీసులు తెలిపారు. కిషన్ అదిలాబాద్ వాసి కాగా.. జస్లిన్, ఇద్దరు చిన్నారులు ఖమ్మం జిల్లా బోనకల్ మండలం ముష్టికుంట్ల వాసులుగా పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు బిక్కనూర్ పోలీసులు తెలిపారు.

## శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

# రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

హైదరాబాద్,అక్టోబర్15 : హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. బద్వేల్-ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లో కబ్జాకు గురైన 4 పార్కులకు విముక్తి కల్పించింది. 19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 హుడా అప్రూవల్ పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జా జరిగినట్లు నిర్ధరించారు. ఈ క్రమంలో బుధవారం ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ప్రహరీలు నిర్మించుకుని వేసిన షెడ్‌లు, రూమ్‌లను తొలగించారు. అనంతరం ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.

# వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు కానుందని వెల్లడించారు. సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ ప్రభుత్వం రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు. 11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

# మోడీ పర్యటనను విజయవంతం చేద్దాం

ఎమ్మెల్సీలు, నేతలతో సీఎం మాట్లాడారు. కేంద్ర సహకారంతో అనేక పాలసీలు, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రానికి పెద్దఎత్తున లాభం చేకూరు తోందని అన్నారు. ఏపీలో గూగుల్ ఏఐ డేటా హబ్ ఏర్పాటు చేసేందుకు ఢిల్లీలో నిన్న గూగుల్ సంస్థతో ఒప్పందం చేసుకున్నామని ఇది చారిత్రాత్మక నిర్ణయమని హర్షం వ్యక్తం చేశారు సీఎం. 1998లో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రాకతో ఐటీ ఎకో సిస్టం ఏర్పడి.. నాలెడ్జి ఎకనామీకి పునాది పడిందని గుర్తుచేశారు. ఏపీకి గూగుల్ డేటా హబ్ రావటంలో ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ చొరవ ఉందన్నారు. గూగుల్ రావడానికి ఐటీ మంత్రి లోకేష్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. అధికారంలోకి వచ్చిన వెంటనే గూగుల్ ప్రతినిధులతో సంప్రదించి రాష్ట్రానికి వచ్చేలా చేశారన్నారు. అతిపెద్ద ఏఐ డేటా హబ్ ఏర్పాటుకు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో గూగుల్ ముందుకు వచ్చిందని.. దేశంలోనే ఇది అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని సీఎం పేర్కొన్నారు. విభజనతో ఎదుర్కొన్న ఇబ్బందుల కంటే గత పాలకులు చేసిన విధ్వంసంతో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని వ్యాఖ్యలు చేశారు. పాలనా పరంగా అనేక తప్పులు చేశారని... వాటిని సరి చేయడానికే చాలా సమయం పట్టిందన్నారు. యోగాంధ్ర, అమరావతి రీస్టార్ట్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేశామన్నారు. ఇప్పుడు ప్రధాని మోదీ పాల్గోనే సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేద్దామని పిలుపునిస్తున్నట్లు తెలిపారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో ఒక్కో కుటుంబానికి రూ.15 వేలు ఆదా అవుతుందన్నారు. నెక్స్ జెన్ సంస్కరణలపై నెల్లాళ్లుగా విస్తృత ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు. రాయలసీమకు పెద్ద ఎత్తున పరిశ్రమలు తీసుకొస్తున్నామని.. సీమ జిల్లాలు ఉద్యావన పంటలకు కేంద్రంగా మారాయన్నారు. రాష్ట్రంలో పోర్టులు, రైల్వేల కనెక్టివిటీ ద్వారా సంపద సృష్టి జరుగుతోందని అన్నారు ముఖ్యమంత్రి. గత పాలకులు సీమలోని సాగునీటి ప్రాజెక్టులకు కనీసం 2 వేల కోట్లు కూడా ఖర్చు చేయలేదని విమర్శించారు. రాయలసీమ టూరిజం డెస్టినేషన్‌గా మారుస్తామని ప్రకటించారు. తిరుపతి, శ్రీశైలం, గండికోట లాంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీ సాధనే లక్ష్యంగా అంతా పనిచేయాలని సూచించారు. రేపు కూడా ప్రధాని రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని తెలిపారు. కర్నూలులో జీఎస్టీపై ప్రధాని సభకు సభకు వచ్చే వారికి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందన్నారు. గ్రామ స్థాయి నుంచి మూడు పార్టీల నేతలు సమన్వయంతో ఈ సభను విజయవంతం చేయాలని కోరారు. కూటమి నేతలంతా కలిసి ఓ మోడల్ స్టేట్‌గా రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. ప్రధాని మోదీ రాకతో శ్రీశైల క్షేత్రానికి ఒక మహర్దశ రాబోతోందని చెప్పుకొచ్చారు. తిరుమల తర్వాత జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఉన్న క్షేత్రంగా శ్రీశైలం అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఇక గూగుల్ సంస్థను ఏపీకి తేవటంలో సీఎం, మంత్రి నారా లోకేష్ కృషి ప్రశంసనీయమని టెలికాన్ఫరెన్స్‌లో మంత్రులు, నేతలు కొనియాడారు.

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా

హైదరాబాద్ : భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ




తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. 'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.

# పాతనేరస్థుడి ఘాతుకం

## మహిళపై అత్యాచారం..ఆపై హత్య

మెదక్,అక్టోబర్15 : ఎలాగూ జీవితఖైదు పడటం ఖాయం.. రెండు రోజుల్లో జైలుకెళ్లాల్సిందే.. ఈ లోపు మళ్లీ తప్పు చేస్తే పోయిదేముందిలే అనుకున్నాడో పాత నేరస్తుడు. బరితెగించి ఓ మహిళను కోరిక తీర్చాలని బలవంతపెట్టాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో అత్యాచారం చేశాడు. అనంతరం చిత్రహింసలు పెట్టి చంపేశాడు. మెదక్ జిల్లాలో కూలీ పని ఇప్పిస్తానని నమ్మించి తీసుకెళ్లి హత్యాచారానికి పాల్పడిన ఘటనలో ఈ సంచలన విషయం బయటపడింది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ జిల్లా వర్ని మండలం సేవాలాల్ తండాకు చెందిన ఫకీర్ నాయక్ సంగారెడ్డి జిల్లా అంబోజిగూడలో నివాసం ఉంటున్నాడు. గతంలో మెదక్‌లో ఓ మహిళను అత్యాచారం చేసి చంపేశాడు. దీనితో పాటు ఫకీర్ నాయక్‌పై మరో ఏడు కేసులు ఉన్నాయి. ఇందులో హత్యాచారం కేసు విచారణ ఇటీవల ముగిసింది. అక్టోబర్ 13వ తేదీన తీర్పును రిజర్వ్ చేశారు. అందులో తనకు ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయమని తెలిసిపోయింది. ఎలాగూ జీవిత ఖైదు పడటం ఖాయం కాబట్టి జైలుకు వెళ్లేలోపు తన కోరికను తీర్చుకోవాలని అనుకున్నాడు. ఈ క్రమంలోనే శుక్రవారం ఉదయం మెదక్‌లోని కూలీల అడ్డా వద్ద పని కోసం ఎదురుచూస్తున్న మెదక్ జిల్లా కొల్చారం మండలానికి చెందిన గిరిజన మహిళపై కన్నేశాడు. పని ఉందని మాయమాటలు చెప్పి ఆమెను బస్సులో ఏడుపాయల కమాన్ వద్దకు తీసుకొచ్చాడు. అక్కడ ఓ నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి.. తన కోరిక తీర్చాలని బలవంతం చేశాడు. అందుకు ఆ మహిళ నిరాకరించడంతో ఆమెను ఓ చెట్టుకు కట్టేసి వివస్త్రను చేసి అత్యాచారం చేశాడు. అనంతరం కర్ర, రాయితో ఆమెను కొట్టాడు. మహిళ చనిపోయిందని భావించి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. శనివారం ఉదయం అపస్మారక స్థితిలో పడి ఉన్న మహిళను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. అనంతరం బాధిత మహిళను ఆస్పత్రికి తరలించారు. కానీ ఆమె పరిస్థితి విషమించడంతో కన్నుమూసింది. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఆ చుట్టుపక్కలఉన్న సీసీ టీవీ కెమెరా ఫుటేజీలను జల్లెడ పట్టారు. ఈ క్రమంలో మెదక్ బస్టాండ్ సమీపంలోని ఓ వైన్‌షాప్ వద్ద పాత నేరస్థుడు ఫకీర్ నాయక్‌ను పోలీసులు గుర్తించారు. అనుమానంతో మంగళవారం అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా.. నేరాన్ని ఒప్పుకున్నాడు. పాత కేసులో ఎలాగూ శిక్ష పడుతుందని తెలిశాకే ఈ అఘాయిత్యానికి ఒడిగట్టానని ఫకీర్ ఒప్పుకున్నాడు.

# సుబేదారి మహిళా కాలేజీలో ఎంబిఎ,ఎంసిఎ సీట్ల భర్తీ

హనుమకొండ,అక్టోబర్15 : తెలంగాణ ఐసెట్- 2025 కన్వీనర్ విడుదల చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా 2025-26 విద్యాసంవత్సరానికి కాకతీయ విశ్వవిద్యాలయం సుబేదారి యూనివర్సిటీ మహిళా కాలేజీలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సులకు కొన్ని సీట్లు ఉన్నాయని, ఆసక్తి ఉన్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఈనెల 17 నుంచి 21 వరకు స్పాట్ అడ్మిషన్ కోసం ఈ కళాశాలలో హాజరుకావచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ఎస్.ఎల్. సౌజన్య తెలిపారు. సీట్ల ఖాళీల వివరాలు కాలేజీ నోటీసు బోర్డు బిణతిఇ।బి.నితిఇ.తిని వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని, అడ్మిషన్లు టీజీఐసెట్-2025 సమన్వయకర్త మార్గదర్శకాలకు అనుగుణంగా ఇవ్వబడతాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

# ఉరితీతా.. ప్రాణాంతక ఇంజక్షనా?

## మరణశిక్ష అమలులో పాతవిధానమే

## సుప్రీంకు కేంద్రం స్పష్టీకరణ

న్యూఢిల్లీ,అక్టోబర్15 : మరణశిక్షఅమలు విధానాన్ని మార్చే ఉద్దేశం లేదని కేంద్ర ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. దేశంలో మరణశిక్ష పడిన ఖైదీలకు ప్రస్తుతం అనుసరిస్తున్న ఉరితీత విధానాన్ని తొలగించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్‌పై బుధవారం అత్యున్నత న్యాయస్థానం విచారణ జరిపింది. అయితే కేంద్రం ఇచ్చిన సమాధానంతో ధర్మాసనం అసంతృప్తి వ్యక్తం చేసింది. కాలానుగుణంగా మార్పులను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధంగా లేకపోవడమే ఇక్కడ సమస్య అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌ను సీనియర్ న్యాయవాది రిషి మల్హోత్రా దాఖలు చేశారు. కనీసం మరణశిక్ష పడిన ఖైదీకి.. ఉరితీతా? లేదా ప్రాణాంతక ఇంజెక్షనా? అని ఎంచుకునే అవకాశమైనా ఇవ్వాలని పిటిషనర్ కోరారు. అమెరికాలోని 49 రాష్ట్రాలు మరణశిక్ష అమలులో ప్రాణాంతక ఇంజెక్షన్ విధానాన్ని అనుసరిస్తున్నాయి. దీని వల్ల మరణ సమయంలో శిక్షపడ్డ నేరస్థుడికి తక్కువ వేదన ఉంటుందని ఇప్పటికే పలు అధ్యయనాల్లో తేలిందని పిటిషనర్ అన్నారు. దీనిపై ధర్మాసనం స్పందిస్తూ.. పిటిషనర్ ప్రతిపాదనను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి దాన్ని పరిగణించేలా చూడాలని ప్రభుత్వం తరఫున వాదిస్తున్న న్యాయవాదికి సూచించారు. అయితే, పిటిషనర్ సూచన సాధ్యమయ్యేది కాదని.. దాన్ని ఇప్పటికే తమ కౌంటర్ అఫిడవిట్‌లో పేర్కొన్నట్లు కేంద్రం తరఫు కౌన్సిల్ కోర్టుకు వివరించింది. ఇది విధానపరమైన నిర్ణయమని, దీనిపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. ఇందుకోసం నిపుణుల కమిటీ ఏర్పాటు చేసే అంశాన్ని గతంలో పరిశీలించినట్లు కోర్టుకు తెలిపారు. కేంద్రం సమాధానంపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కాలానుగుణంగా ఎన్నో అంశాల్లో మార్పులు వచ్చాయి. కానీ, ప్రభుత్వం మాత్రం ఆ మార్పులను స్వీకరించేందుకు సిద్ధంగా లేదు. అదే ఇక్కడ సమస్యగా మారిందని వ్యాఖ్యానించింది. అయితే, ప్రస్తుతానికి దీనిపై తాము ఎలాంటి విధానపరమైన ఆదేశాలు ఇవ్వలేమని పేర్కొంది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను నవంబరు 11వ తేదీకి వాయిదా వేసింది.

# తమిళనాడులో బాంబు బెదిరింపులు

## కాన్సులేట్లకు బెదిరింపులతో తనిఖీలు

చెన్నై,అక్టోబర్15 : తమిళనాడులో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. గత కొన్నాళ్లుగా ప్రముఖుల ఇళ్లు, ప్రధాన కార్యాలయాలకు బాంబు బెదిరింపులు వస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా చెన్నైలోని పలు విదేశీ రాయబార కార్యాలయాలతో పాటు ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఇళయరాజా స్టూడియోకు ఈ తరహా బెదిరింపులు వచ్చాయి. దీంతో అప్రమత్తమైన పోలీసులు దర్యాప్తు చేపట్టి ఆయా ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. చెన్నై లోని అమెరికా, రష్యా, ఇంగ్లాండ్, థాయిలాండ్, శ్రీలంక, సింగపూర్ కార్యాలయాలకు గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఈ మెయిల్స్ వచ్చాయి. బాంబు పేలుళ్లు జరగనున్నట్లు ఆ సందేశాల సారాంశం. దీంతో పోలీసులు ఆయా కార్యాలయాల వద్ద ముమ్మరంగా సోదాలు చేపట్టారు. టి.నగర్‌లోని ఇళయరాజా స్టూడియోకు మంగళవారం బాంబు బెదిరింపు వచ్చింది. డీజీపీ ఆఫీసుతో పాటు ఇళయరాజాకు మెయిల్ ద్వారా ఈ బెదిరింపులు వచ్చినట్లు తెలుస్తోంది. సమాచారమందుకున్న పోలీసులు వెంటనే బాంబ్ స్క్వాడ్‌తో స్టూడియోకు చేరుకొని తనిఖీలు చేపట్టారు. అయితే, అక్కడ ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. దీంతో దాన్ని నకిలీ బెదిరింపుగా తేల్చారు. ఇదే మెయిల్ అడ్రస్‌తో గత కొన్ని వారాలుగా చెన్నైలోని పలువురు వీఐపీలకు ఇదేతరహా బెదిరింపులు వచ్చినట్లు ప్రాథమికంగా నిర్ధరించారు. దీనిపై సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఆన్‌లైన్ మోసాలపై పోలీసుల హెచ్చరిక

## ఎలాంటి లింకులను ఓపెన్ చేయొద్దని సూచన

హైదరాబాద్,అక్టోబర్15 : ఆన్‌లైన్ మోసాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు. దీపావళితో పాటు రాబోయే పండుగల సందర్భంగా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేసే వాళ్లు అప్రమత్తంగా ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ఓ ప్రకటన విడుదల చేశారు. ఫేక్ ఈ కామర్స్ వెబ్‌సైట్లు, మాల్వేర్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఫెస్టివల్ డిస్కౌంట్ల పేరుతో బ్యాంక్ వివరాలు, క్రెడిట్ కార్డ్ సమాచారంతో మోసాలకు సైబర్ కేటుగాళ్లు పాల్పడుతున్నారని తెలిపారు. వాట్సాప్, ఘాఓఘా, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్ ద్వారా ఫేక్ షాపింగ్ లింక్‌లపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. నమ్మకమైన ఈ కామర్స్ వెబ్‌సైట్లలో మాత్రమే షాపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. అన్ని ఖాతాలకు 2-ఫ్యాక్టర్ ఆథెంటికేషన్ (2ఈం) ఆప్షన్ ఏర్పాటు చేసుకోవాలని హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు సూచించారు.

# బిసి జపం చేస్తూ.. ప్రజలకు మోసం

## మరోమారు కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్15 : 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారని రాజాసింగ్ ఆరోపించారు. బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందుత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మాటల తూటాలను వదిలారు. మంగళవారం కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

## పరకామణి దొంగలు బయటకు వస్తారు: భాను ప్రకాశ్

తిరుపతి,అక్టోబర్15 : వైకాపా హయాంలో తిరుమలలో నిబంధనలు అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పరకామణి వ్యవహారం ఇందులో భాగమన్నారు. తిరుమలను తమ ఆదాయవనరుగా మార్చుకుని శ్రీవారికే శఠగోపం పెట్టారని మండిపడ్డారు. వారి పాపం పండిందని అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదే ఛైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి చేయకూడని పనులన్నీ చేశారని ఆరోపించారు. 2023లో పరకామణి కేసును పక్కదారి పట్టించారు. కేసును లోక్ అదాలత్‌కు పంపడంలో భూమన కీలకపాత్ర పోషించారు. అధికారులపై తీవ్ర ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ చేయడం దారుణం. హుండీని దోచేసిన వ్యక్తి ఆస్తులను బలవంతంగా రాయించుకున్నారు. పరకామణి కేసులో అసలు పాత్రధారులు త్వరలో బయటపడతారని పేర్కొన్నారు. ఇందులో ఎవరెవరి పాత్ర ఉందన్నది త్వరలో తేలుతుందన్నారు.

# మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాం

## బీహార్‌లో ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలవండి

## బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం

న్యూఢిల్లీ,అక్టోబర్15 : బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లకు చేరువయ్యేందుకు బిజెపి కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. అక్కడ అనుసరించాల్సిన వ్యూహంపై ఆ రాష్ట్ర బీజేపీ బూత్ వర్కర్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలను నేరుగా కలుసుకుని తెలియజేయాలని సూచించారు. 'మేరా బూత్ సబ్సే మజబూత్' ప్రోగ్రాంలో భాగంగా 'నమో యాప్' ద్వారా ప్రధానమంత్రి పార్టీ కార్యకర్తలతో బుధవారంనాడు సంభాషించారు. 'ప్రతి కార్యకర్త తమ తమ ఏరియాల్లో మోదీనే. నా తరఫున ప్రభుత్వ పథకాలపై ప్రజలకు గ్యారెంటీ ఇవ్వండి' అని మోదీ సూచించారు. ప్రభుత్వ పథకాలకు, పౌరులకు మధ్య వారధిగా కార్యకర్తలు నిలవాలన్నారు. ప్రభుత్వ పథకాలతో ప్రజలకు ఏవిధమైన లబ్ది చూకూరుతోందో ఇంటింటికి వెళ్లి వారికి వివరించాలని కోరారు. ఐక్య ఎన్డీయే ఈ ఎన్నికల్లో విజయాన్ని సాధించి, రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగేలా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జీవికా యోజన' పథకంలో లబ్దిదారుగా ఉన్న పూర్ణియాకు చెందిన బీజేపీ కార్యకర్త మేఘా దేవితో మోదీ మాట్లాడుతూ, మహిళా లబ్దిదారులను కలుసుకుని ప్రభుత్వ పథకాలతో వారికి ఏ విధంగా మేలు జరుగుతుందో వివరించాలని సూచించారు. దీపావళి పండుగ వస్తున్నందున ఇంటింటికి వెళ్లి జీఎస్టీ తగ్గింపుతో మహిళలకు ఏవిధంగా లబ్ది చేకూరుతోందో వివరించాలని, అందుకు సంబంధించిన డాటాను ఫోన్లలో రెడీ చేసుకుని ఆయా కుటుంబాలకు షేర్ చేయాలని సూచించారు. స్థానిక మహిళా గ్రూపులను కలుసుకుని వారి నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవాలని, వాటిని రికార్డు చేసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయాలని పేర్కొన్నారు. ఈసారి బిహార్‌లో రెండుసార్లు దీపావళి రానుందని, మొదటిది అక్టోబర్ 20న అయితే రెండవది నవంబర్ 14న ఎన్డీయే సాధించబోయే విజయోత్సవమని అన్నారు. ఉమెన్ ఎంఎ÷-లాయిమెంట్ స్కీమ్ ద్వారా బీహార్‌లోని 1.2 కోట్ల మంది మహిళలకు లబ్ది చేకూర్చామని చెప్పారు. కేంద్రం, నితీష్ కుమార్ ప్రభుత్వ హయాంలో అమలవుతున్న పథకాల లబ్దిదారుల జాబితాను తయారు చేసుకోవాలని, సంక్షేమ పథకాల సక్సెస్ స్టోరీలతో కూడిన వీడియోలను తమతమ ఏరియాల్లోని కుటుంబాలకు షేర్ చేయాలని దిశానిర్దేశర చేశారు. ఓటింగ్‌ను పండుగలా జరుపుకోవాలని, కమ్యూనిటీ స్ఫూర్తిని పటిష్టం చేసేందుకు బూత్ టీమ్‌లు లంచ్ షేర్ చేసుకోవాలని అన్నారు. ఆర్జేడీ హయాంలోని ఆటవిక రాజ్యంలో ఎన్నో అకృత్యాలు జరిగాయని, అప్పటి తప్పిదాల పాలన, ప్రస్తుత అభివృద్ధి పాలనకు మధ్య తేడాను యువతకు తెలియజేసే ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. 'బూత్ పటిష్టంగా ఉంటే విజయం మరింత పటిష్టంగా ఉంటుంది' అంటూ కార్యకర్తలను మోదీ ఉత్సాహపరిచారు.

# దుశ్శాసనులను మించిన మంత్రులు

## మహిళలను అవమానించడం సరికాదు

## ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజం

హైదరాబాద్,అక్టోబర్15 : భర్తను కోల్పోయి బాధలో మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామా, సీరియల్ అంటూ అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రుల తీరు దుశ్శాసనుడిని మించిపోయిందని బీఆర్ఎస్ సీనియర్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ధ్వజమెత్తారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ఎట్లయినా గెలవాలని మహిళలను అవమానించేలా ఘోరమైన సంస్కృతికి తెరలేపింది కాంగ్రెస్ అని ఆయన మండిపడ్డారు. ఇందిరా గాంధీ చనిపోతే చాలామంది కన్నీళ్లు పెట్టుకున్నారు మీ దృష్టిలో అది కూడా సీరియల్, డ్రామానేనా? అని ఆర్ఎస్పీ నిలదీశారు. తెలంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. పొన్నం ప్రభాకర్ అన్న మాటలు చూస్తే.. ఇలాంటి మంత్రి కూడా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారా అని అనిపిస్తుంది. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే డ్రామాలు చేయడం అందరికీ వచ్చు.. ఇది సినిమా కాదు సీరియల్ కాదు అనడం సరికాదు. రాజీవ్ గాంధీ, ఇందిరాగాంధీ, వైఎస్ రాజశేఖర్ రెడ్డి చనిపోయినప్పుడు చాలా మంది కన్నీళ్లు పెట్టారు.. అది కూడా డ్రామాలేనా..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. మాగంటి సునీత జామా మసీదు ఎదుట రోడ్డు మీద నిలబడి కాంగ్రెస్ బాకీ కార్డులు పంచితే కేసు నమోదు చేశారు. ఆమె మసీదులోకి వెళ్లలేదు, రోడ్డు మీద నిలబడి ప్రచారం చేయడం ఏ రకంగా నేరం అవుతుంది. డిప్యూటీ తహసీల్దార్ ఫిర్యాదు చేయగానే వెంటనే మాగంటి సునీత మీద, ఆమె కూతురు చిన్న అమ్మాయి అక్షర మీద కేసు నమోదు చేశారు. అలానే ఇతరులు అని మెన్షన్ చేశారు.. ఎందుకంటే ఇంకెవరైనా బీఆర్ఎస్ నాయకులు ప్రచారంలో తిరిగితే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైళ్లలో వేయాలని చూస్తున్నారు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. మాగంటి సునీత కన్నీళ్లు పెడితే అది ఒక డ్రామా, సీరియల్ అని అన్న పొన్నం ప్రభాకర్‌కు మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద నోటీసులు ఇచ్చారా? కేటీఆర్ మహిళలు బస్సులో ప్రయాణిస్తుంటే చేయని



కామెంట్‌కు ఆయనకు నోటీసులు ఇచ్చి మహిళా కమిషన్‌కు వచ్చేదాకా పట్టుబట్టారు కదా.. ఇప్పుడు పొన్నం ప్రభాకర్‌కు నోటీసులు ఇవ్వరా? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

## ఈనెల 18న రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలి

**- బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్...**



**ఎండపల్లి,అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** ఈనెల 18న బీసీ సంఘాల ఐక్య కార్యచరణ సమితి చైర్మన్ ఆర్. కృష్ణయ్య ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల శాఖ అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్ కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జీరో జారీ చేస్తే, సదరు జీవో పై హైకోర్టు స్టే విధించడం అత్యంత బాధాకరమని, రాష్ట్ర ఎన్నికల్లో హైకోర్టు జోక్యం చేసుకోవడం సరికాదని వ్యాఖ్యానించారు. హైకోర్టు స్టే విధించినందుకు నిరసనగా చేపడుతున్న బంద్ కు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సంపూర్ణంగా మద్దతు తెలిపాలని, బీసీ కుల సంఘాల నాయకులంతా బంద్ లో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## గాలికుంటు వ్యాది నివారణా వారోత్సవాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే కవ్వంపల్లి



**తిమ్మాపూర్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ...... ప్రభుత్వం పాడిపరిశ్రమను ప్రోత్సహిస్తూ పెద్దపీట వేస్తుండగా మంచి మేత,దాణా అందించి పశువులు అనారోగ్యాల బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వ్యాధులు సోకినప్పుడు పశువులకు చికత్స చేయించడంలో సరైన అవగాహన లేక పశువులకు మందులు వేయించడానికి రైతులు ముందుకు రాకపోవడంతో గాలికుంటు వ్యాధి నివారణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి విడతల వారీగా గాలికుంటు వ్యాధి నివారణ వారోత్సవాలు నిర్వహిస్తుందని వారోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రైతులను కోరారు.కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకుడు, పశువైద్యాధికారులు,మండల కాంగ్రెస్ మండల స్థాయి, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఛాంపియన్షిప్ టెక్నికల్ అఫిషియల్ గా ఎరవేన అజయ్

**- ట్రినిటీ సి బి యస్ ఈ స్కూల్లో పి.ఈ.టి గా విధులు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండ లో ఈ నెల 16 నుండి 18 వరకు జరగనున్న 5వ ఇండియన్ ఓపెన్ అండర్ 23వ సంవత్సరం నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు టెక్నికల్ అఫిషియల్ గా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ట్రినిటీ సి బి యస్ ఈ స్కూల్‌లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న పెద్ద కల్వల గ్రామానికి చెందిన ఎరవేన అజయ్ నియామకమైనట్లు పెద్దపల్లి అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కొమ్ము గట్టయ్య తెలిపారు. ఈ సందర్భంగా నేషనల్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ కు టెక్నికల్ అఫిషియల్ గా అజయ్ నియామకం పట్ల ట్రినిటీ స్కూల్ ఛైర్పర్సన్ దాసరి మమత ప్రశాంత్ రెడ్డి ,ప్రిన్సిపల్ సర్బరి ముఖర్జీ, వైస్ ప్రిన్సపాల్ రాహుల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## రిక్రియేషన్ క్లబ్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన ప్రధాన కార్యదర్శిని సత్కరించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా ఘన విజయం సాధించిన సిటీ కేబుల్ ఎండి కొట్టే సదానందం మంగళవారం పెద్దపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు గారిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గా నూతనంగా ఎన్నికైన కొట్టే సదానందం ను ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపి శాలువతో సత్కరించారు.

## అబ్దుల్ కలాంకు ఘన నివాళి



**(ది క్రైమ్ న్యూస్) బ్యూరో:** పెద్దపల్లి జిల్లా ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకుని అమరవీరుల స్తూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లిజిల్లా అధ్యక్షుడు గుండేటి ఐలయ్య యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కందుల సదాశివ్, రాష్ట్ర జర్నలిస్టుల ఫోరం కోఆర్డినేటర్ చర్లపల్లి సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ మంద భాస్కర్ యాదవ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి కందుల అశోక్ పటేల్, పెద్దపల్లి అధ్యక్షుడు సింగారపు రవికుమార్ యాదవ్, పెండెం అంజి, కలువల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**◆ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**మానకొండూర్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని రైతు వేదికలో 112 మంది సిఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు బుధవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చెక్కులను పంపిణీ చేశారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా నేటి వరకు 20విడుతల్లో 4,43,38,000 రూపాయలు మంజూరయ్యాయని, గతంలో మాదిరిగా కాకుండా త్వరితగతిన చెక్కులు పంపిణీ చేస్తూ ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకుంటుండగా, ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయ్ కుమార్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, నాయకులు తాళ్లపల్లి సంపత్ గౌడ్, రామిడి తిరుమల్ రెడ్డి, సాయిరి దేవయ్య, బోళ్ళ మురళీధర్, వరహాల చారి, కనకం అశోక్, ఆకుల సంజీవ్ రావు,కనకం కుమార్, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, తమ్మిశెట్టి రాజేష్,దాసరి శ్రీనివాస్ యాదవ్, మాతంగి సహదేవ్, అంజయ్య, మడుపు ప్రేమ్ కుమార్, వాల అంజుత్ రావు, రామిడి శ్రీనివాస్ రెడ్డి, కొండ్ర సురేష్, నాగిశెట్టి రాజయ్య, తోట శ్రీనివాస్, బుర్ర శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు

**◆ డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి ◆ మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్షించిన అదనపు కలెక్టర్ డి.వేణు**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యల పై ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ బనావత్ వనజతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు.జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్.డి.పి.ఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఆలోచనా విధానం, ఆలోచనా శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదక ద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలియ జేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలు, హాస్టల్స్ (ప్రభుత్వ, ప్రైవేట్) లలో విద్యార్థుల అలవాట్లను పర్యవేక్షించాలని, విద్యా సంస్థల పరిసర ప్రాంతాలలో ఎక్కడ డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు రాకుండా చూసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాల పై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనే సమాంతరంగా వాటి నియంత్రణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మాదక ద్రవ్యాల రవాణా, సాగు, వినియోగం నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. అటవీ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో రైస్ మిల్లులకు తరలించాలి

**◆ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించేలా ప్రణాళిక ◆ ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని 24 గంటలలో మద్దతు ధరకు కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో సమావేశ మందిరంలో వానాకాలం పంట కొనుగోలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను ముందుగానే ఓపెన్ చేయాలని, ఒకేసారి ధాన్యం భారీగా రాకుండా క్రమ పద్ధతిలో వచ్చేలా చూడాలని అన్నారు. మన కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని వెంటనే మద్దతు ధరకు కొనుగోలు చేసి 24 గంటల లోగా రైస్ మిల్లులకు తరలించి ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి వేగవంతంగా జరిగేలా పటిష్ట వ్యవస్థను పౌరసరఫరాల సంస్థ సిద్ధం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రం, రైస్ మిల్లుల వద్ద హమాలీల కొరత రాకుండా చూడాలని అన్నారు.ప్రతి మండలంలో హార్వెస్టర్లతో వ్యవసాయ విస్తరణ అధికారులు సమావేశం నిర్వహించి వరి కోతల సమయంలో పాటించాల్సిన నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అన్నారు. నవంబర్ చివరి వరకు పెద్దపల్లి జిల్లాలో 2 లక్షల పైగా మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసేలా కార్యాచరణ ఉండాలని అన్నారు. నవంబర్ నెలలో ప్రతిరోజు మన పెద్దపల్లి జిల్లాలో 10 నుంచి 12 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు జరిగేలా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాలు కురిసే సమయంలో టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## జనసేన పార్టీ నేత పులగం సుబ్బు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న: జనసేన నాయకులు






**కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్బి కాలనీ 5వ పేస్ జనసేన పార్టీ కార్యాలయంలొ జనసేన నాయకుడు పులగం సుబ్బు పుట్టినరోజు సందర్భంగా సుబ్బు ని శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్‌కి నివాళులు అర్పించిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్





**కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా, విద్యార్థులకు మార్గనిర్దేశకునిగా, రచయితగా అసమాన ప్రతిభా పాటవాలు చూపిన మహెూన్నత వ్యక్తి, మిస్సైల్ మ్యాన్ గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన అసామాన్య ప్రజ్ఞాశాలి డాక్టర్ అవుల్ ఫకీర్ జైనలుబ్దీన్ అబ్దుల్ కలాం 94వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి సర్కిల్ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ గుడ్ విల్ హెూటల్ చౌరస్తాలో ఉన్న అబ్దుల్ కలాం విగ్రహానికి డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన డాక్టర్ అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అన్నారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు, పేపర్ బాయ్ నుంచి ప్రెసిడెంట్ వరకు సాగిన ఆయన జీవన ప్రస్థానం యువతరానికి స్ఫూర్తిదాయకం అని తెలియచేసారు. కార్యక్రమంలో శివరాజ్ గౌడ్, బి.వెంకటేష్, కరీమ్, నజీర్, షౌకత్ అలీ మున్నా, పెద్ద ఖాజా, చిన్న ఖాజా, గౌస్, యాజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య బద్దంగా డిసిసి ఎన్నిక

◆ రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ కు పూర్వవైభవం ◆ కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి
◆ తమిళనాడు మాజీ ఎంపీ డా. జయ కుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రజాస్వామ్య బద్ధంగా డీసీసీల ఎన్నిక జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేయాలని తమిళనాడు మాజీ ఎంపీ డాక్టర్ జయకుమార్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావులు పేర్కొన్నారు. బుధవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో ఎ.ఐ.సి.సి పరిశీలకులు తమిళనాడు మాజీ ఎంపి డా. జయ కుమార్ తో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా పెద్దపల్లి ఆర్ బి గెస్ట్ హౌస్‌లో ఎ.ఐ.సి.సి పరిశీలకులు డా. జయ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే విజయ రమణ రావు వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు, తమిళనాడు ఎంపీ డాక్టర్ జయ కుమార్ మాట్లాడుతూ ఏఐసీసీ నిర్ణయం హర్షించదగ్గదని, రాబోయే భవిష్యత్తు కాలంలో సమర్ధవంతమైన నాయకుని ఎన్నుకోగలుగుతామని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కిందిస్థాయి నుంచి వివరించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి, పిసిసి కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ నాయకత్వంతో అమలవుతున్న పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గం లతో పాటు ధర్మపురి నియోజకవర్గం ధర్మారం గ్రామంలో కూడా అభిప్రాయ సేకరణ చేయనున్నట్లు వివరించారు. డిసిసి ఎన్నికకు ప్రతి కార్యకర్త స్వేచ్ఛగా పోటీ చేయవచ్చని, అయితే అభిప్రాయ సేకరణ అనంతరం అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని ఆయన వివరించారు. డిసిసి అధ్యక్షుని ఎంపిక దరఖాస్తు కోసం ఈ నెల 22 వరకు చేసుకోవచ్చని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం కేంద్రానికి పంపిన బీసీ బిల్లు కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తేల్చకపోవడం సరి కాదన్నారు. అమలు కానీ 42% బిసి రిజర్వేషన్ అసెంబ్లీ తీర్మానం చేసిందని చెబుతున్న బిజెపి నాయకులు కేంద్రంలో నాయకత్వం వహిస్తున్న నరేంద్ర మోడీని నిలదీయాలన్నారు. అభిప్రాయ సేకరణతో పెద్దపల్లి జిల్లా డిసిసి ఏర్పాటు పారదర్శకంగా జరుగుతుందని అభిప్రాయపడ్డారు. పార్టీ డి.సి.సి ఎంపిక ప్రజాస్వామ్య బద్దంగా ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ జాతీయ భారత్ జోడో యాత్రతో మార్పు వచ్చిందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాలని గ్రామీణ స్థాయి ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ నేషనల్ కో ఆర్డినేటర్ కేతూరి వెంకటేష్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ రాజేష్, టీపీసీసీ ప్రోటోకాల్ సెక్రటరీ బసిత్, పార్టీ జనరల్ సెక్రటరీ కాశీపాక రాజేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాన్నాయక దామోదర్ రావు, ఆరే సంతోష్, మార్కెట్ చైర్మన్లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, గండు సంజీవ్, మండల పార్టీ అధ్యక్షులు కాదర్ల శ్రీనివాస్, చిలుక సతీష్, మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సామ రాజేశ్వర్ రెడ్డి, బొజ్జ శ్రీనివాస్, సదయ్య, పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్, వేగోలపు అబ్బయ్య గౌడ్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంకూరి అవినాష్, అసెంబ్లీ అధ్యక్షులు ముత్యాల నరేష్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**మానకొండూర్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లాలోని మానకొండూర్, జమ్మికుంట (బాలురు), చింతకుంట, హుజురాబాద్, చొప్పదండి(బాలురు) గురుకులాల్లో 5 నుండి,9వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా గురుకులాల సమన్వయ అధికారి గోలి జగన్నాథం బుధవారం ఒక ప్రకటనను విడుదల చేశారు. అర్హత గల విద్యార్థులు ఆదార్ కార్డు,కులం, ఆదాయం, ప్రవేశపరీక్ష రాసి ఉంటే జిరాక్స్ జతచేసి ఈనెల 16నుండి 19వ తేదీల్లో ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు పైన పేర్కొన్న గురుకులాల్లో దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. టీజీ సెట్ పరీక్ష రాసిన విద్యార్థులకు మొదటి ప్రాధాన్యతనిస్తూ పరీక్ష రాయని విద్యార్థులకు డ్రా పద్ధతిలో అవకాశం కల్పించామని ప్రవేశ పరీక్ష రాసి ఇతర పాఠశాలల్లో అడ్మిషన్ పొందిన విద్యార్థులకు అవకాశం లేదని తెలుపుతూ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు కౌన్సిలింగ్ తేది ఈనెల 21న తమ ఒరిజినల్ ధ్రువ పత్రాలతో కరీంనగర్ పట్టణంలో గల అంబేద్కర్ స్టడీ సర్కిల్ మొదటి అంతస్తులోని ఎస్సిడిడి కార్యాలయానికి ఉదయం 10గంటల వరకు హాజరు కావాల్సిందిగా జిల్లా గురుకులాల సమన్వయాదికారి గోలి జగన్నాథం ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి బోనాలు..







**శామీర్ పేట, అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్) :** డోలు దరువు శివసత్తుల పూనకాలతో ఎంతో ఉత్సాహంగా శ్రీ రేణుక ఎల్లమ్మతల్లికి బోనాలను అంగరంగ వైభోగంగా నిర్వహించారు. బుధవారం మండల కేంద్రం శామీర్ పేటలోని శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి 8వ వార్షికోత్సవం సందర్భంగా అమ్మవారికి భోనాలను చేశారు. గ్రామం నుంచి శ్రీ రేణుక ఎల్లమ్మతల్లి, మాతమ్మలకు రెండు బోనాలను గౌడ కులస్తులతో పాటు గ్రామంలోని భక్తులు బోనాలను తీసుక వెళ్లి సమర్పించారు. అలాగే అమ్మవారికి ఒడిబియ్యం పోసి మొక్కులను తీర్చుకున్నారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# బహుజనుల రాజకీయ భవితవ్యానికి నాంది బిసి బంద్

◆ ప్రతీ బిసి ఉద్యమంలో భాగస్వామి కావాలి ◆ ఈ నెల18న బంద్‌కు పిలుపునిచ్చిన బిసి జెఏసి నేతలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బహుజనుల శక్తిప్రదర్శనలో ప్రతీఒక్క బిసిబిడ్డ బాగస్వామి కాలని బిసి జేఏసి నాయకులు పిలుపునిచ్చారు. బుదవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పలువురు బిసి సంఘాల, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. 18న రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలు, వ్యాపారవాణిజ్య కేంద్రాలు, ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు బందులో పాల్గొంటాయని తెలిపారు. చరిత్రలో మొట్టమొదటిసారి బిసిలు బందుకు పిలుపునిచ్చారన్న వారు దేశమంతా తెలంగాణవైపు చూసేలా బిసిబందు ఉండబోతుందని స్పష్టం చేశారు. రాజకీయాల్లో బిసిలకు 42శాతం వాటా ఇవ్వాల్సిందేనని తేల్చిచెప్పారు. రాబోయే కాలంలో విద్యా, ఉపాధి అవకాశాల్లో సైతం వాటాకోసం ఉద్యమాలు చేయబోతున్నట్లు ప్రకటించారు. బిసి బందుకు అన్ని రాజకీయ పార్టీలు, కులసంఘాలు మద్దతునిస్తున్నాయని, కాంగ్రెస్ పార్టీ సైతం ఉద్యమంలో పాలుపంచుకోవాలని నేతలు కోరారు. బిసి ఓట్లతో అగ్రవర్ణాలు సాగిస్తున్న రాజకీయ చదరంగానికి ఈ బందుతో సమాదానం చెప్పాలని బిసిలకు పిలుపునిచ్చారు. బిసిలంతా స్వచ్ఛందంగా బందులో పాల్గొనాలని తెలిపారు. ఈ సమావేశంలో బిసి సంఘాల నేతలు తాడూరి శ్రీమాన్, నల్లవెల్లి శంకర్, బిజెపినేత కావేటి రాజగోపాల్, సిపిఐ నాయకులు తాంద్ర సదానందం, కల్లెపల్లి అశోక్, తోట రాజ్ కుమార్, గుండేటి అయిలయ్య, కందుల సదాశివ్, కలవేణి రవి, సూత్రం పరమేశ్వర్, బొడ్డుపల్లి రాంమూర్తి, కందుల అశోక్, సొన్నాయిటంకం శివ, పొలం సతీష్ యాదవ్, చర్లపల్లి సురేష్ గౌడ్, సురేష్, సింగారపు రవికుమార్, వెండల అంజి, నేరల్ల లక్ష్మయ్య, నవీన్, రమేష్, పడాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శలు





**మానకొండూర్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలో రామగిరి రాకేష్ రహదారి ప్రమాదంలో, రంగపేటలో మారెళ్ళ పెద్ద బుచ్చిరెడ్డి ఇటీవల మరణించగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం మృతుల చిత్ర పటాలకు నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మండలాద్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు తాళ్ళపల్లి సంపత్ గౌడ్,ద్యావ శ్రీనివాస్ రెడ్డి,రేమిడి శ్రీనివాస్ రెడ్డి, బందెల మహేందర్, వరహాల చారి, ఎగోలపు శ్రీనివాస్ తదితరులు ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు.

# ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక ద్రుఢత్వం ఎంతో అవసరం

**- సి.ఐ సుబ్బారావు, యువ భారత్ సభ్యుడు కుమార్ యాదవ్**





**కూకట్ పల్లి అక్టోబర్ 15 (ది క్రైమ్ న్యూస్):** మేరా యువభారత్ సభ్యుడు కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో కూకట్ పల్లిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి సర్కిల్ ఇన్ స్పెక్టర్ సుబ్బారావు హాజరై గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చదువుతో పాటు, క్రీడలలో పాల్గొని శారీరక దృఢత్వాన్ని పెంచుకోవడం ద్వారా అనేక లక్ష్యాలను సాధించవచ్చు అన్నారు. యువతను, క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న మేరా యువభారత్ సభ్యులను అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా బంగారు భవిష్యత్తును నిర్మించుకొనుటకు క్రీడా మైదానాలలో, గ్రంథాలయాలలో, విద్యాలయాలలో ఎక్కువ సమయం గడపాలన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చందన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో అమ్మాయిలు కూడా క్రీడల పై మక్కువ పెంచుకొని క్రీడారంగంలో రాణించాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, యువజన సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ బోర్డుపై ప్రయాణం..... ఆర్టీసీపై ఆంక్షలేవి....?



**మానకొండూర్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** గ్రామీణ ప్రాంతాల వారికి ఆర్టీసీ బస్సులు సరిపోక ప్రమాదమని తెలిసినా కూడా విద్యార్థులు ఫుట్ బోర్డుపై వేళాడుతూ వెళుతున్నారు. ఉచిత బస్సు కారణంగా ఆర్టీసీ సరైన బస్సులు నడిపించకపోవడంతో విద్యార్థులకు ఈ దుస్థితి నెలకొంది. బుదవారం హుజురాబాద్ నుండి కరీంనగర్ వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రయాణికులతో నిండిపోగా విద్యార్థులు వేళాడుతూ ప్రమాదకరంగా ప్రయాణించడాన్ని మానకొండూర్ వద్ద "ది క్రైమ్ న్యూస్" తన కెమెరాలో బంధించింది. బస్సులో 60-70మంది ప్రయాణికులున్నట్లు అంచనా కాగా పాఠశాల వ్యానులో 40మందికంటే ఒక్కరు ఎక్కువ ఉన్నా పెనాల్టీ విధించే రవాణా శాఖ అధికారులు ఆర్టీసీ బస్సులపై ఆంక్షలు ఎందుకు విధించలేకపోతున్నారో అర్థంకాలేని పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి అధిక లోడ్ తో ప్రమాదకరంగా డ్రైవింగ్ చేసే ఆర్టీసీ డ్రైవర్లపై చర్యలు తీసుకోవాల్సిందిగా వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

## ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**- మండల పశువైద్యాధికారి డాక్టర్ బూర మనోజ్..**

**ఎండపల్లి, అక్టోబర్ 15 :(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో శిబిరాలను ఏర్పాటు చేసినట్లు మండల వైద్యాధికారి డా. బూర మనోజ్ తెలిపారు. ఎండపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పశు వైద్య శిబిరాన్ని బుధవారం వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక-జితేందర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరిగా వేయించుకోవాలని ఏఎంసీ చైర్మన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ బూర మనోజ్, ఏఎంసీ డైరెక్టర్లు ద్యావ మహిపాల్ రెడ్డి, మాచర్ల సంజీవ్, బోరుకుంట రాజయ్య, ముచ్చర్ల కొమురయ్య యాదవ్ పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా

**న్యూఢిల్లీ, అక్టోబర్15:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

# గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

### గూగుల్‌లో కొడితే జగన్ బండారం బయటకొస్తుంది

### మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి

**నెల్లూరు, అక్టోబర్15:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్ఠాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.

# మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

### వైఎస్ షర్మిలకు బిజెపి నేత యామిని శర్మ హితవు

**విజయవాడ, అక్టోబర్15:** మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. జిఎస్‌టి 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ అని అభివర్ణించారు. బుధవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో యామిని శర్మ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు. జీఎస్టీపై షర్మిల మాట్లాడింది అర్థం లేని రాజకీయ పిచ్చి ప్రచారం మాత్రమేనని ధ్వజమెత్తారు. జీఎస్టీ 2.0 సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించి.. చిన్న వ్యాపారాలకు సులభతరం చేస్తూ, రాష్ట్రాలకు మరింత ఆర్థిక స్వాతంత్యం÷-ర ఇస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి ఇవి ఎందుకు కనిపించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకి అభివృద్ధి కన్నా అబద్దాల మీద రాజకీయాలు చేయడం అలవాటని యామిని శర్మ విమర్శించారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్‌నేనని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్టాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్‌కి ప్రత్యేక హోదా గురించి మాట్లాడే హక్కు లేదని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి హోదాని ఆచరణలో చూపిస్తోందని స్పష్టం చేశారు. కర్నూలులో జరుగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం సభ కాదని.. ఇది రాష్ట్ర ఆర్థిక శక్తి పునరుద్ధరణ వేడుక అని అభివర్ణించారు. ఈ సభలో ప్రజలతో కలిసి ఆర్థిక సంస్కరణల సంబురాలు చేయాలని యామిని శర్మ పేర్కొన్నారు.

# బుల్‌డోజర్‌ను అభివృద్ధికి వినియోగిస్తాం

### మంగళగిరిలో హిటాచి షోరూమ్ ప్రారంభించిన లోకేశ్

**అమరావతి, అక్టోబర్15:** మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి. ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మి గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మి గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మి గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.

# కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే ..

### కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన అభివృద్ధి

### కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర భేటీ

**విజయవాడ, అక్టోబర్15:** కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైకాపా నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే జరగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అన్ని మద్యం దుకాణాల వద్ద లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా తనిఖీ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించి.. ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ జే బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశారని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే.. వైకాపా దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం కేసులో నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు జైల్లో ఉండగా.. జోగి రమేశ్ పేరు చెబుతాడని ఎలా తెలుసని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. జోగి రమేశ్ తన సొంత సామాజికవర్గం వారి దగ్గర డబ్బులు తీసుకుని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పించాడని ఆరోపించారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీనియర్ నేత నెట్టెం రఘురాం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# పరకామణి దొంగలు బయటకు వస్తారు: భాను ప్రకాశ్

**తిరుపతి, అక్టోబర్15:** వైకాపా హయాంలో తిరుమలలో నిబంధనలు అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరించారని తితిదే పాలకమండలి సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి ఆరోపించారు. పరకామణి వ్యవహారం ఇందులో భాగమన్నారు. తిరుమలను తమ ఆదాయవనరుగా మార్చుకుని శ్రీవారికే శఠగోపం పెట్టారని మండిపడ్డారు. వారి పాపం పండిందని అన్నారు. తిరుపతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తితిదే ఛైర్మన్‌గా వైవీ సుబ్బారెడ్డి చేయకూడని పనులన్నీ చేశారని ఆరోపించారు. 2023లో పరకామణి కేసును పక్కదారి పట్టించారు. కేసును లోక్ అదాలత్‌కు పంపడంలో భూమన కీలకపాత్ర పోషించారు. అధికారులపై తీవ్ర ఒత్తిడితో లోక్ అదాలత్‌లో రాజీ చేయడం దారుణం. హుండీని దోచేసిన వ్యక్తి ఆస్తులను బలవంతంగా రాయించుకున్నారు. పరకామణి కేసులో అసలు పాత్రధారులు త్వరలో బయటపడతారని పేర్కొన్నారు. ఇందులో ఎవరెవరి పాత్ర ఉందన్నది త్వరలో తేలుతుందన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించి లబ్ధి పొందండి

### ◆ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ





**మానకొండూర్, అక్టోబర్ 15(ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలోని దేవంపల్లి, కెల్లేడు,రంగపేట,పచ్చునూర్, లక్ష్మీపూర్ గ్రామాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్య కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. దళాలతో మోసపోకుండా రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం మద్దతు ధరను పెంచిన సందర్భంగా కొనుగోలు కేంద్రాల్లో నాణ్యత ప్రమాణాలను పాటించి లబ్ధిపొందాలని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. కార్యక్రమాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎడిఆర్డిఓ. రవి కుమార్, డిపిఎం. వేణు గోపాల్, ఏపిఎంలు. సంతోష్, రాజేందర్, సిసిలు మురళి, జ్యోతి, సులోచన, చంద్రమౌళి, విఓఏలు, గ్రామ సంఘం సభ్యులు, సహకార సంఘం డిసిఓ.రామానుజా చార్యులు, డిఎస్ఓ. నర్సింగారావు, సివిల్ సప్లై డిఎం.రజినీకాంతరావు, డిటిఎస్.శ్రీనివాస్, తహశీల్దార్ విజయ్ కుమార్, సొసైటీ ప్రత్యేకాధికారి శివనాగేందర్ రెడ్డి, నోడల్ అధికారి రవికుమార్, సొసైటీ సిబ్బంది, మాజీ డైరెక్టర్లు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, డైరెక్టర్లు మాతంగి సహదేవ్, అంజయ్య, బందెల మహేందర్, శ్రీధర్, ఏగోలపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ వరి ధాన్యం కొనుగోలు చేయాలి

**◆ కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన ◆ సన్న రకం ధాన్యాన్ని వ్యవసాయ అధికారులు పక్కాగా ధ్రువీకరించాలి ◆ ధాన్యం రవాణా కు అవసరమైన వాహనాలను సన్నద్ధం చేయాలి ◆ వానాకాలం 2025 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ మద్దతు ధర పై వరి ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసి 48 నుంచి 72 గంటల్లో చెల్లింపులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు గల వరి పంటను మాత్రమే కొనుగోలు చేయాలని, ఎవరి దగ్గర నుంచి ఎటువంటి ఒత్తిడి వచ్చిన నాణ్యతలేని పంట కొనుగోలు చేయవద్దని అదనపు కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లకు సూచించారు.ప్రతిరోజు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఓపిఎంఎస్ లో ట్యాబ్ ఎంట్రీ పూర్తి కావాలని అన్నారు. కోనుగోలు చేసిన పంటకు చెల్లింపులు రైతులకు 48 నుంచి 72 గంటల వ్యవధిలో గంటల్లో జరరుగుతాయని అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు.. మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు.మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు తెలిపారు.వాతావరణ శాఖ సూచనలు గమనించాలని, ఈ అంశాన్ని రైతులకు చేరేలా వ్యవసాయ విస్తరణ అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు, దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సన్న వడ్లు సంచులకు రెడ్ ట్యాగ్, దొడ్డు వడ్ల సంచులకు గ్రీన్ కలర్ ట్యాగ్ వేయాలని అన్నారు. వరి కోతల ప్రకారం అవసరమైన కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత గన్ని సంచులకు ట్యాగ్, సెంటర్ నెంబర్ వేయాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని లేనిపక్షంలో రవాణా కాంట్రాక్టర్లకు కోత విధించడం జరుగుతుందని , ఈ అంశాన్ని స్పష్టంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ రవాణా శాఖ అధికారి ఆదేశించారు.రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద, రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైతులకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టెంట్, కుర్చీలు వేయాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన గన్నీ బ్యాగులను నాణ్యత తీసుకునే ముందే పరిశీలించాలని అదనపు కలెక్టర్ సూచించారు. వరి పంట కొనుగోలు సమయంలో వరి రకం (సన్న, దొడ్డు), తేమ శాతం, శుభ్రం చేశారా వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. వరి పంట నాణ్యత ప్రమాణాలు మనం రిజిస్టర్ లో స్పష్టంగా రాసుకోవాలని అన్నారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, కొనుగోలు కేంద్రాలపై వచ్చే వ్యతిరేక వార్తలను ఎప్పటికప్పుడు పరిశీలించి, లోపాలు ఏవైనా ఉంటే సవరించుకొని సమాధానం అందజేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, అగ్రికల్చర్ ఏ.ఓ.లు,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం

### ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం

### సహచర మంత్రులతో సమీక్షించిన అచ్చన్నాయుడు

**కర్నూలు, అక్టోబర్15:** ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలీప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.


# బిసి జపం చేస్తూ..ప్రజలకు మోసం

### మరోమారు కిషన్ రెడ్డిపై రాజాసింగ్ విమర్శలు



**హైదరాబాద్, అక్టోబర్15:** 'ఇదేమి రాజ్యం.. ఇదేమి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం.. కిషన్ రెడ్డి రాజ్యం తాజాగా మరోసారి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు.. తెలంగాణలో ఎన్నికలు జరిగినప్పుడల్లా లేదా ప్రముఖ నాయకుడు వచ్చినప్పుడల్లా, భవిష్యత్తులో ఒక బీసీ తెలంగాణకు ముఖ్యమంత్రి అవుతాడని అందరూ అంటారు. తెలంగాణలో చిన్న ఎన్నికల గాని పెద్ద ఎన్నికల గాని వస్తే బీసీలనే మర్చిపోతారని రాజాసింగ్ ఆరోపించారు. బీసీలు మన తెలంగాణ భారతీయ జనతా పార్టీ లోపట ఎక్కడున్నారో కొద్ది చెప్తారా కిషన్ రెడ్డి. నేను ఇంతకు ముందు ఎప్పుడూ ఎస్సీలు, బీసీలు, ఎస్టీలు లేదా ఓబీసీల గురించి మాట్లాడలేదు. నేను హిందూత్వం గురించి మాత్రమే మాట్లాడుతాను. కానీ నేను ఈరోజు దాని గురించి మాట్లాడటానికి కారణం మీరు ప్రతి ఎన్నికల్లో బీసీ కార్డును ప్లే చేసి, బీసీ సమాజానికి మీరు మోసం చేస్తారు. అందుకే నేను ఈరోజు చెప్పాల్సి వచ్చింది.' అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై రాజాసింగ్ మాటల తూటాలను వదిలారు. మంగళవారం కూడా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపై ఎమ్మెల్యే రాజాసింగ్ ఆరోపణలు చేశారు. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిజీ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మీరు ఎన్ని ఓట్ల తేడాతో ఓడిపోతారు? జూబ్లీ హిల్స్ ప్రజలు మిమ్మల్ని అడుగుతున్నారు. బీఆర్ఎస్‌ను గెలిపిస్తారా? కాంగ్రెస్‌ను గెలిపిస్తారా..? అని సోషల్ మీడియాలో మిమ్మల్ని జనాలు అడుగుతున్నారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్ సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోకి వస్తుంది. మీ గౌరవం ప్రమాదంలో ఉందా ' అని రాజాసింగ్ వ్యాఖ్యలు చేశారు.

# జీర్ణ సమస్యలతో బాధపడుతున్నారా? అయితే కాసిన్ని ఖర్జూరాలు తినండి..



ఏడాది పొడవునా మార్కెట్‌లో లభించే పండ్లలో ఖర్జూరం ఒకటి. వివిధ రకాల ఖర్జూరాలు మార్కెట్లో లభిస్తుంటాయి. అన్ని రకాల ఖర్జూరాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అందుకే వీటిని 'సూపర్ ఫుడ్' అని కూడా పిలుస్తారు. ప్రతిరోజూ ఖర్జూరం తినడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. రోజూ ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఇక్కడ తెలుసుకుందాం. ఖర్జూరంలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇందులో మెగ్నీషియం, పొటాషియం, కాపర్, మాంగనీస్, విటమిన్ బి6, కె అధికంగా ఉంటాయి. విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉండే ఖర్జూరంలో పోషక విలువలు చాలా



ఎక్కువ. ఖర్జూరం తినడం వల్ల ఫ్రక్టోజ్, సుక్రోజ్ వంటి చక్కెరలు శరీరంలోకి ప్రవేశిస్తాయి. శరీరానికి వెంటనే శక్తి అందుతుంది. అందుకే ఉపవాసం తర్వాత ఖర్జూరం తినడం మంచిది. ఖర్జూరం పొట్టకు చాలా మంచిది. ఖర్జూరాలు జీర్ణక్రియలో సహాయపడతాయి. జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతాయి. పీచు పుష్కలంగా ఉండటం వల్ల మలబద్ధకం నుంచి కూడా ఉపశమనం లభిస్తుంది. ఖర్జూరం గుండె ఆరోగ్యాన్ని కూడా కాపాడుతుంది. యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండే ఖర్జూరాలు హృదయనాళ వ్యవస్థకు చాలా మేలు చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించే శక్తి కూడా ఖర్జూరాలకు అధికంగా ఉంటుంది. ఖర్జూరంలో చక్కెర ఉన్నప్పటికీ ఇవి రక్తంలో చక్కెరను పెంచవు. అయినప్పటికీ డయాబెటిస్ పేషెంట్లు వీటిని తీసుకునే ముందు వైద్యుల సలహా తీసుకోవడం మంచిది. ఖర్జూరాలు మెదడు ఆరోగ్యాన్ని పెంచడానికి, మెదడు పనితీరును పెంచడంలో సహాయపడతాయి.

# వీరికి సంజీవని ఈ పండు.. రోజూ ఒకటి తిన్నారంటే ఈ వ్యాధికి దీన్ని మించిన దివ్యౌషధం లేదు.!

రక్తంలో చక్కెర స్థాయిలను సహజంగా నియంత్రించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. వాటిలో ఒకటి పండ్లు తినడం. కొన్ని పండ్లను తీసుకోవడం వల్ల సహజంగా మీ శరీరానికి ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అలాంటి వాటిలో అవకాడో ఒకటి. దీనిని బటర్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. ఈ పండు మన శరీరానికి చాలా పోషకాలను అందిస్తుంది. అవకాడోలో కూరగాయల మాదిరిగానే ఆరోగ్యకరమైన పదార్థాలు ఉంటాయి. ఇందులో కొవ్వు అధికంగా ఉన్నప్పటికీ, ఇది మీ శరీరాన్ని అదనపు కొవ్వు నుండి రక్షిస్తుంది.మీ శరీరం ఫోలిక్ యాసిడ్ వంటి విటమిన్లను ఉత్పత్తి చేయడంలో సహాయపడుతుంది. కాబట్టి మీరు ఈ పండును పచ్చిగా తినవచ్చు. అవకాడో మీ శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి సహాయపడుతుంది. ఇది కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్ స్థాయిలను కూడా నియంత్రణలో ఉంచుతుంది. అవకాడోను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల స్ట్రోక్ లేదా గుండె జబ్బులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది.అవకాడోలో ఉండే కొవ్వు ఆమ్లాలు, లైపేస్ ఎంజైమ్ శరీరంలోని కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది. అవకాడోలో విటమిన్ బి, విటమిన్ కె, విటమిన్ ఇ, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. అవకాడోలో ఉండే పొటాషియం మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మీ రక్తపోటును అదుపులో ఉంచుతుంది. అవకాడోలో ఉండే ఫైబర్ మీ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.



## కొబ్బరినీళ్లు తాగే అలవాటుందా..? ఈ సమస్యలున్న వారు అస్సలు తాగకూడదంట.. ఇక మీ ఇష్టం..

ప్రస్తుత కాలంలో ఎన్నో అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఈ తరుణంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం.. ముఖ్యంగా ఎండాకాలంలో చాలామంది డీహైడ్రేషన్ సమస్యతో బాధపడుతుంటారు. వాస్తవానికి.. శరీరంలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఒకవేళ నీటిశాతం తగ్గితే.. అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి ఉంటుంది. బాడీ డీహైడ్రేషన్‌కు గురైనప్పుడు కొబ్బరి నీరు అమృతంలా పనిచేస్తుంది.. వాస్తవానికి కొబ్బరి నీరు ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఎందుకంటే ఇందులో విటమిన్ సి, విటమిన్ ఇ, ఐరన్, కాల్షియం, కాపర్, ఫాస్ఫరస్, పొటాషియం, మెగ్నీషియం వంటి పోషకాలు ఉంటాయి. ఇవి శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సాయపడతాయి.. కొబ్బరినీళ్లు ఎప్పుడు తాగినా తాగినా మంచిదే కానీ.. కొందరికి మాత్రం సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయని పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. కొన్ని సమస్యలున్న వారు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. ఏ వ్యాధితో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదో ఇప్పుడు తెలుసుకోండి. కిడ్నీ సంబంధిత వ్యాధులు ఉన్నవారు: కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడేవారు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఇందులో పొటాషియం ఎక్కువగా ఉండటం వల్ల ఆరోగ్యానికి హాని కలుగుతుంది. మధుమేహ రోగులు: మధుమేహ వ్యాధిగ్రస్తులు కొబ్బరినీళ్లు తాగకూడదు. ఎందుకంటే దానిలో గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా ఎక్కువ. అందుకే.. కొబ్బరినీళ్లు తాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అలర్జీ: అలర్జీ బాధితులు కొబ్బరినీళ్లు తాగకూడదు. కొబ్బరి నీరు తాగితే చర్మంపై దురద, మంట, చర్మం ఎర్రబడడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. అధిక రక్తపోటు: అధిక రక్తపోటుతో బాధపడేవారు కూడా సాధ్యమైనంతమేరకు కొబ్బరినీటికి దూరంగా ఉండాలి.. అయితే, వైద్యుల సలహా మేరకు మాత్రం కొబ్బరి నీళ్లు తాగవచ్చు.



## కప్పు కాఫీ.. తాగితే అమేజింగ్ అంతే.! వీళ్లు మాత్రం అస్సలు జోలికి వెళ్లొద్దు..



ప్రపంచవ్యాప్తంగా కాఫీ లవర్స్ చాలామందే ఉంటారని చెప్పడంలో అతిశయోక్తి లేదు. కొంతమందికి కాఫీ తాగనిదే రోజు గడవదు. అంతలా ఎడిక్ట్ అవుతారు. ఉదయాన్నే బెడ్ కాఫీ తాగితేనే గానీ తమ రోజు మొదలుపెట్టరు. అయితే కాఫీ లిమిట్‌గా తాగితే ఫర్వాలేదు. కాని అధిక మోతాదులో తీసుకుంటేనే అనేక అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ముఖ్యంగా ఈ వ్యాధులు ఉన్నవారు కాఫీని అస్సలు తాగకూడదు. మీరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటే.. అస్సలు కాఫీ తాగొద్దు. కాఫీలో కెఫిన్ శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది మెదడు నరాలపై ప్రభావం చూపిస్తుంది. అలాగే రక్త ప్రసరణ కూడా మందగిస్తుంది. అధిక మొత్తంలో కెఫిన్ శరీరంలోకి చేరితే.. మైగ్రేన్ మరింత ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. మీకు హై-బీపీ ఉన్నట్లయితే.. కాఫీ తాగకండి. కాఫీ తాగడం వల్ల రక్తపోటు స్థాయి మరింతగా పెరుగుతుంది. దాని వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. అలాగే కాఫీ తాగడం వల్ల ఒత్తిడి పెరుగుతుంది. దీంతో బీపీలో హెచ్చుతగ్గులు ఉండొచ్చు. డయాబెటిక్ పేషెంట్లు కాఫీ తాగడం మానేయాలని చాలామంది ఆరోగ్య నిపుణులు అంటున్నారు. కాఫీ తాగడం వల్ల డయాబెటిక్ రోగులకు అధిక రక్తపోటు వచ్చే ప్రమాదం ఉంది. రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యంగా ఉన్నవారు కూడా కాఫీ తాగకూడదు. గర్భధారణ సమయంలో కాఫీ తాగడం మంచిది కాదు. కాఫీలో ఉండే కెఫిన్ శాతం మీ శరీరంలోని రక్త ప్రసరణను ప్రభావితం చేస్తుంది. దీని వల్ల కడుపులో పెరుగుతున్న పిండానికి రక్తం సరఫరాలో అసమతుల్యత ఏర్పడుతుంది. ఒకవేళ మీకు ఒత్తిడిని ఎదురుకుంటున్నట్లయితే.. కాఫీ గురించి అస్సలు ఆలోచించొద్దు. నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాఫీని ఎక్కువగా తాగడం వల్ల శరీరంలో కార్టిసోల్ హార్మోన్‌పై అధిక ప్రభావం పడుతుంది. ఇది ఒత్తిడిని మరింత ఎక్కువ చేస్తుంది. కాగా, ఈ వార్త కేవలం పలు అధ్యయనాలు, వైద్య నిపుణుల రీసెర్చ్ ఆర్టికల్స్ ఆధారంగా ప్రచురించింది మాత్రమే. మీరు ఏదైనా డైట్ ఫాలో కావాలన్నా.. డాక్టర్ సలహా కచ్చితంగా తీసుకోండి.

## మీ బుజ్జాయి కళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే.. రోజుకొక్కసారి ఇలా చేయండి



మన శరీరంలోని ముఖ్యమైన అవయవాలలో కన్ను ఒకటి. చూపు లేని లోకం అంధకారం అని పెద్దలు అందుకే అంటారు. కాబట్టి కంటి సంరక్షణ చాలా ముఖ్యం. ముఖ్యంగా నేటి డిజిటల్ యుగంలో పిల్లలు చిన్నప్పటి నుంచే ఫోన్ స్క్రీన్‌కు అలవాటు పడుతున్నారు. దీంతో పిల్లల కళ్ళు బాల్యం దశలోనే ప్రమాదంలో పడుతున్నాయి. కాబట్టి చిన్న వయసు నుంచే పిల్లల కళ్లకు తగిన జాగ్రత్తలు తీసుకోకుంటే వయసు పెరిగే కొద్దీ సమస్యలు మరింత తీవ్రతరం అవుతాయి. మీ కంటిపాప చూపును జాగ్రత్తగా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం ఆయుర్వేదాన్ని ఆశ్రయించవచ్చు. మంచి కంటి చూపుకు, కంటి సంరక్షణకు ఆయుర్వేద నివారణలు ఎంతో ఉపయోగపడతాయి. తర్పన్ అనేది ఒక రకమైన ఆయుర్వేద చికిత్స. ఇది కళ్ళను తేమగా ఉంచడానికి, దృష్టిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. ఇది కంటి దురదను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. దీనిని ఎలా వినియోగించాలంటే.. నెయ్యిని కళ్లపై నెమ్మదిగా రాసి, ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కళ్లను కడగాలి. ఇలా క్రమం తప్పకుండా చేయడం వల్ల కళ్లకు చాలా మంచిది. కళ్లలోకి చేరే రకరకాల దుమ్ము, కాలుష్య కారకాలను తొలగించి కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. అయితే అధిక వేడి, చల్లటి నెయ్యిన కళ్లకు ఎప్పుడూ పూయకూడదు. అలాగే కళ్లపై ప్రత్యక్ష సూర్యకాంతి పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లల కళ్లలోకి యువి కిరణాలు నేరుగా పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. సూర్యుడి నుండి కళ్ళను రక్షించడం కూడా అవసరమే. నేటి యుగంలో పిల్లల ముందు టీవీ, ల్యాప్‌టాప్, మొబైల్ స్క్రీన్‌లు కనిపిస్తున్నాయి. వాటిని నివారించలేం. అయితే పిల్లలను స్క్రీన్‌కు దూరం ఉంచడం మీ చేతుల్లో పనే. ఇది మీ పాపాయి కళ్లను కొంత వరకు కాపాడుతుంది. ఆయుర్వేదం ప్రకారం సోంపు గింజలు తినడం కళ్ళకు ఎంతో మేలు జరుగుతుంది. సోంపు గింజలు నోటి దుర్వాసనను తొలగించడంలో కూడా ఉపయోగపడతాయి. కాబట్టి రోజూ భోజనం తిన్న తర్వాత సోపు తింటే కళ్లకు మేలు చేస్తుంది. అలాగే త్రిఫల, ఉసిరి కళ్లకు చాలా మేలు చేస్తుంది. త్రిఫల పొడి, ఉసిరి పొడి కలిపి మీ చిన్నారికి ఆహారంలో ఇవ్వవచ్చు. దానితో పాటు కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆరోగ్యకరమైన జీవనశైలి కూడా అలవాటు చేయాలి. విటమిన్ ఎ అధికంగా ఉండే ఆహారాన్ని పిల్లలకు తినిపిస్తే కళ్లు ఆరోగ్యంగా ఉంటాయి.

## పోషకాల్లో తిరుగులేని పొద్దుతిరుగుడు.. తింటే అద్భుతమైన శక్తి



పొద్దుతిరుగుడు విత్తనాలలో విటమిన్ సి, విటమిన్ ఇ, విటమిన్ బి6, ఫైబర్, ఐరన్, జింక్, కాపర్, ఫాస్ఫరస్ మరియు కాల్షియం వంటి అనేక ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ ఎముకలను బలోపేతం చేయడమే కాకుండా మీ జీర్ణవ్యవస్థను కూడా మెరుగుపరుచుకోవచ్చు. అలాగే, అవి డయాబెటిక్ రోగులకు ఔషధం లాంటివి. ఎందుకంటే వీటి సహాయంతో రక్తంలో చక్కెర స్థాయిని నిర్వహించడంలో సహాయపడతాయి. పొద్దుతిరుగుడు పువ్వుకు ఎంత అందం ఉంటుందో, దాని గింజల్లో అంత ఆరోగ్యం దాగివుందని నిపుణులు అంటున్నారు. పొద్దుతిరుగుడు విత్తనాలు ఆరోగ్యానికి వరం లాంటివి. ప్రతిరోజూ వాటిని తినడం వల్ల ఈ అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. నేటి అనారోగ్యకరమైన జీవనశైలిలో, ఆహారం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో పొద్దుతిరుగుడు విత్తనాలను చేర్చుకోవడం ద్వారా కొలెస్ట్రాల్ నుండి రక్తపోటు వరకు నియంత్రించవచ్చు. పొద్దుతిరుగుడులో డైటరీ ఫైబర్, ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయి. ఇవి అనేక వ్యాధులలో గొప్ప ప్రయోజనాలను అందిస్తాయి. పొద్దుతిరుగుడు విత్తనాలలో అద్భుతమైన ఆరోగ్య నిధి దాగి ఉంది. శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి ఆహారంలో కొన్ని గింజలను చేర్చుకోవడం చాలా మేలు చేస్తుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను ఉపయోగించడం వల్ల అనేక ఆరోగ్య సమస్యల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే పొద్దుతిరుగుడు విత్తనాలను తీసుకోవడం ద్వారా, మీరు మలబద్ధకం సమస్య నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు విత్తనాలలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. కాబట్టి వాటిని మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల కడుపు సంబంధిత సమస్యల నుండి ఉపశమనం పొందవచ్చు. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ఈ విత్తనాలను తీసుకోవడం ద్వారా మీరు చాలా వరకు ఉపశమనం పొందవచ్చు. పొద్దుతిరుగుడు గింజలు డయాబెటిక్ రోగులకు ఒక ఔషధం లాంటివి., ఎందుకంటే వాటిలో పాలీసాచురేటెడ్ కొవ్వు పుష్కలంగా ఉంటుంది. కార్బోహైడ్రేట్ పరిమాణం తక్కువగా ఉంటుంది. పొద్దుతిరుగుడు విత్తనాలను తినడం వల్ల జీవక్రియ రేటు పెరుగుతుంది. వాటిలో మెగ్నీషియం కూడా పుష్కలంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో సన్‌ఫ్లవర్ సీడ్స్ రెగ్యులర్ వినియోగం బరువు తగ్గడానికి, స్థూలకాయాన్ని అదుపులోకి తీసుకురావడానికి సహాయపడుతుంది. ఎముకల ఆరోగ్యాన్ని పెంపొందించడంలో కూడా ఈ విత్తనాలు చాలా మేలు చేస్తాయి. మీరు కూడా కీళ్ల నొప్పుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. ఎందుకంటే ఇందులో కాల్షియం, మెగ్నీషియం, జింక్ మరియు ఇనుము మంచి మొత్తంలో ఉంటాయి. పొట్టను శుభ్రం చేయడంలో పొద్దుతిరుగుడు గింజలకు మరొకటి పోటీ లేదు. వీటిని తీసుకోవడం ద్వారా మీరు మీ జీర్ణవ్యవస్థను బలోపేతం చేయడమే కాకుండా, శరీరంలోని టాక్సిన్స్‌ను కూడా బయటకు పంపవచ్చు . ప్రతిరోజూ 2 టేబుల్ స్పూన్ల పొద్దుతిరుగుడు విత్తనాలు మీ ఆరోగ్యానికి వరం కంటే తక్కువ కాదు.

# స్పోర్ట్స్


# టీమ్ఇండియాకు కలిసొస్తుందా?

మహిళల ప్రపంచకప్ 2025లో శ్రీలంక–న్యూజిలాండ్ మధ్య మంగళవారం జరిగాల్సిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దైంది. శ్రీలంక ఇన్నింగ్స్ ముగిసిన వెంటనే వర్షం కురవడంతో న్యూజిలాండ్ బ్యాటింగ్ చేయలేకపోయింది. దీంతో మ్యాచ్?ను రద్దు చేస్తున్నట్లు అంపైర్లు ప్రకటన చేశారు. ఇక ఇరు జట్లు తలా ఒక పాయింట్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక జట్టు 6 వికెట్ల నష్టానికి 258 పరుగుల గౌరవప్రదమైన స్కోర్ సాధించింది. అయితే లంక ఇన్నింగ్స్ అనంతరం న్యూజిలాండ్ ఛేజింగ్ ప్రారంభించేలోపే స్టేడియంలో మళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో మ్యాచ్ క్యాన్సిల్ అయ్యింది. ఇక ఈ మ్యాచ్ రద్దవడంతో శ్రీలంక 2 పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో ఉంది. ఇప్పటిదాకా శ్రీలంక గెలుపు నమోదు చేయలేదు. నాలుగు మ్యాచ్‌ల్లో రెండు ఓడగా, ఇంకా రెండు మ్యాచ్?లు రద్దు అయ్యాయి. మరోవైపు న్యూజిలాండ్ 3 పాయింట్లతో ఐదో స్థానంలో కొనసాగుతోంది. అయితే ఈ మ్యాచ్ రద్దు అవ్వడం ఈ రెండు జట్లకు భారీ దెబ్బకొట్టినట్టైంది. అయితే టోర్నీలో ప్రస్తుతం భారత్– కివీస్? మధ్య సెమీస్ రేసు రసవత్తరంగా ఉంది. తాజాగా మ్యాచ్ క్యాన్సిల్ అవ్వడంతో శ్రీలంకకు సెమీఫైనల్ అవకాశాలు కష్టమయ్యాయి. మరోవైపు కివీస్? కూడా సెమీస్ ఛాన్స్?లు సంక్లిష్టం చేసుకుంది. ఇది భారత్?కు ఒక రకంగా మంచి అవకాశం. టీమ్ఇండియా తమ తదుపరి మ్యాచ్?ల్లో అన్నింట్లో నెగ్గితే 10 పాయింట్లు వస్తాయి. ఒకవేళ కివీస్ ఇకపై ఆడే 3 మ్యాచ్?ల్లో విజయం సాధిస్తే 9 పాయింట్లే అవుతాయి. ఇక్కడ మరో ఇంట్రెస్టింగ్ ఏటంటే? భారత్– కివీస్ మధ్య కూడా ఒక మ్యాచ్ ఉంది. ఈ మ్యాచ్?లో నెగ్గిన వాళ్లకు సెమీ ఫైనల్?కు చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉంటాయి. ఈ మ్యాచ్‌లో శ్రీలంక బ్యాటింగ్ ఎంచుకొని నిలక్షి డి సిల్వా (55 పరుగులు నాటౌట్, 28 బంతుల్లో) మెరుపులు మెరిపించింది. కేవలం 26 బంతుల్లోనే 50 పరుగులు మార్క్ అందుకుంది. ఈ క్రమంలో వరల్డ్?కప్ టోర్నమెంట్‌లో వేగవంతమైన అర్ధశతకం సాధించింది. ఇందులో 7 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. కెప్టెన్ చమరి అటపట్టు (53 పరుగులు) అర్ధశతకం సాధించింది. దీంతో 6 వికెట్లకు లంక 258 పరుగులు చేసింది. కెప్టెన్ అటపట్టు, యువ బ్యాటర్ విశ్మీ గుణరత్నె (42)తో కలిసి 101 పరుగుల భాగస్వామ్యం నిర్మించింది. హాసిని పెరెరా కూడా 44 పరుగులతో జట్టుకు మద్దతు ఇచ్చింది. ఇన్నింగ్స్ ఆరంభంలోనే అటాపట్టు అద్భుతమైన కవర్ డ్రైవ్‌తో ప్రారంభించి తన ధోరణి స్పష్టంచేసింది. తొలి విజయానికై ఎదురుచూస్తున్న శ్రీలంక టాప్‌ఆర్డర్‌లో వ్యూహాత్మక మార్పు చేసింది. 20 ఏళ్ల గుణరత్నెను కెప్టెన్‌తో కలిసి ఓపెనింగ్‌కు పంపింది, ఆ నిర్ణయం విజయవంతమైంది.



## కోహ్లీ, రోహిత్‌తోపాటు జర్నీ చేయని గంభీర్

భారత క్రికెట్ అభిమానుల ఎదురుచూపులు ఫలించాయి. ఆస్ట్రేలియాతో జరగబోయే ముఖ్యమైన మూడు వన్డేల సిరీస్ కోసం విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో కూడిన టీమిండియా తొలి బ్యాచ్ ఆటగాళ్లు ఆసీస్‌కు బయలుదేరారు. అయితే, ఈ తొలి బృందంలో హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ లేకపోవడం విశేషం. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మతో సహా మొదటి బ్యాచ్ ఆటగాళ్లు బుధవారం (అక్టోబర్ 15, 2025) ఉదయం ఢిల్లీలోని ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఆస్ట్రేలియాకు పయనమయ్యారు. జట్టు సభ్యులు: విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, కొత్త వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, ఓపెనర్ యశస్వి జైస్వాల్, ఆల్‌రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి, పేసర్లు అర్ష్‌దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఈ తొలి బృందంలో ఉన్నారు. ఆటగాళ్లతో పాటు కొంతమంది సపోర్ట్ స్టాఫ్ కూడా ఆస్ట్రేలియా వెళ్లారు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కోచింగ్ సిబ్బందిలోని మరికొంతమంది సభ్యులు మాత్రం బుధవారం సాయంత్రం తర్వాత ఆస్ట్రేలియాకు బయలుదేరనున్నారు. ఈ సిరీస్‌కు ముందు, టీమిండియా వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్‌ను 2–0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ టెస్టు సిరీస్ మంగళవారం (అక్టోబర్ 14) ముగియడంతో, అందులో పాల్గొన్న ఆటగాళ్లు ఆ తరువాత రోజు ప్రయాణానికి సిద్ధమయ్యారు. గంభీర్ కూడా వెస్టిండీస్ టెస్ట్ సిరీస్‌లో జట్టుతో ఉన్నారు. టెస్టులు, టీ20ల నుంచి వైదొలిగిన తర్వాత, వన్డే ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పునరాగమనం చేస్తుండటం పట్ల ఈ సిరీస్‌పై మరింత ఆసక్తి నెలకొంది. వీరు చివరిసారిగా ఈ ఏడాది మార్చిలో ఛాంపియన్స్ ట్రోఫీలో వన్డే మ్యాచ్ ఆడారు. ఆస్ట్రేలియా సిరీస్‌లో వారి అనుభవం జట్టుకు చాలా విలువైనదని హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వెస్టిండీస్‌తో టెస్ట్ సిరీస్ విజయం తర్వాత జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. అయితే, 2027 వన్డే ప్రపంచకప్ భవితవ్యంపై మాత్రం ఆయన స్పష్టత ఇవ్వకుండా, "ప్రస్తుత కాలంలో ఉండటం చాలా ముఖ్యం. రాబోయే పర్యటనలో కోహ్లీ, రోహిత్ బాగా రాణించాలని ఆశిస్తున్నాను" అని తెలిపారు.






## ఎంపికలో సమూల మార్పులు చేయాలి

**ఆటగాళ్లు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదు**

**టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే**

టీమ్ఇండియా సీనియర్ బ్యాటర్ అజింక్యా రహానే సెలక్షన్ కమిటీలో నియామకాలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. డొమెస్టిక్ క్రికెట్ సెలక్టర్ల ఎంపికలో పాత పద్ధతులతో కాకుండా, సమూల మార్పులు చేసి కొత్త విధానాలు అనుసరించాల్సి ఉందని అన్నాడు. అలాగే యువ ఆటగాళు సెలక్టర్లకు అస్సలు భయపడకూడదని చెప్పాడు. రీసెంట్?గా తన యూట్యూబ్ ఛానెల్?లో ఛతేశ్వర్ పుజారాతో రహానే చిట్?చాట్ నిర్వహించాడు. ఈ క్రమంలోనే రహానే ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం సెలక్షన్ కమిటీలో పేరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలంటే సదరు వ్యక్తి కనీసం 10 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉండి, క్రికెట్ నుంచి రిటైరై ఐదు సంవత్సరాలు దాటాలి. ఇదీ ప్రస్తుత నిబంధన. అలా అయితేనే దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంది. ఈ లెక్కన ఛెతేశ్వర్ పుజారా రీసెంట్?గానే అంతర్జాతీయ క్రికెట్?కు గుడ్? బై చెప్పాడు. అతడు సెలక్షన్ కమిటీలో దరఖాస్తూ చేసుకోవాలంటే 2030 దాకా ఆగాల్సిందే! అయితే ఇలా కాకుండా రీసెంట్?గా రిటైరైన క్రికెటర్లే సెలక్షన్ కమిటీలో ఉండాలని అభిప్రాయపడ్డాడు. 'ఆటగాళ్లు సెలక్టర్లకు భయపడకూడదు. నేను ముఖ్యంగా దేశవాళీ క్రికెట్‌లో సెలక్షన్ కమిటీ నియామకం గురించి మాట్లాడాలనుకుంటున్నాను. సెలక్షన్ కమిటీ నియామకంలో మార్పులు జరగాలి. కెరీర్?లో అత్యుత్తమ స్థాయిలో క్రికెట్ ఆడి ఇటీవల రిటైర్ అయినా వాళ్లను సెలక్టర్లుగా నియమించాలి. అంతేకాని ఎప్పుడో 7– 8ఏళ్ల కిందట రిటైర్ అయిన వాళ్లను సెలక్టర్లుగా ఎంపిక చేస్తే ఎలా. అలా ఎంపిక చేయొద్దు. ఎందుకంటే క్రికెట్‌లో ఎప్పటికప్పుడు చాలా మార్పులు వస్తున్నాయి' 'అందుకు అనుగుణంగా సెలక్టర్ల మైండ్ సెట్ మారాల్సిన అవసరం ఉంది. 20– 30ఏళ్ల కిందట క్రికెట్ ఎలా ఆడారు? అన్న విధానాలతో నిర్ణయాలు తీసుకునేవారు వద్దు. టీ20, ఐపీఎల్ వంటి ఫార్మాట్లతో కొత్త తరం ఆడుతున్న మోడ్రన్ స్టైల్? క్రికెట్?ను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. సెలక్షన్ కమిటీలో దాదాపు అన్ని రాష్ట్రాల వాళ్లు ఉండేలా చూడాలి. అప్పుడే ఆటగాళ్లు స్వేచ్ఛగా, ధైర్యంగా క్రికెట్ ఆడగలరు' అని రహానే అన్నాడు. దీనికి పుజారా కూడా రహానే అభిప్రాయంతో ఏకీభవించాడు.



## విరాట్ స్టైల్‌కు అభిమానులు ఫిదా

భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా వన్డే సిరీస్ ప్రారంభానికి వారం రోజుల కంటే తక్కువ సమయం ఉంది. అంతకుముందు, విరాట్ కోహ్లీ భారతదేశానికి తిరిగి వచ్చాడు, ఇక్కడి నుంచి అతను ఇతర భారత ఆటగాళ్లతో కలిసి ఆస్ట్రేలియాకు వెళ్తాడు. కింగ్ కోహ్లీని మంగళవారం నాడు న్యూఢిల్లీ విమానాశ్రయంలో చూశారు, అక్కడ అతనిని ఘనంగా స్వాగతించారు. విమానాశ్రయంలో విరాట్ నల్లటి చొక్కా, తెలుపు ప్యాంటులో కనిపించాడు, అతని ఈ లుక్ ఫోటో బాగా వైరల్ అవుతోంది. విరాట్ కోహ్లీ న్యూఢిల్లీ విమానాశ్రయంలో కనిపించగానే అభిమానులు ఎగబడ్డారు. అందుకే అతని నల్ల చొక్కా, తెలుపు ప్యాంటు ఫోటోను ఫ్యాన్స్ షేర్ చేస్తున్నారు. %ఖూా% 2025 ముగిసిన తర్వాత విరాట్ కోహ్లీ తన పిల్లలు, భార్యతో కలిసి లండన్ వెళ్లారు. ఇప్పుడు ఆస్ట్రేలియా టూర్‌కు వెళ్లేందుకు టీంతో కలిసేందుకు లండన్ నుంచి వచ్చారు. అతను గత సంవత్సరం %%20 ఫార్మాట్ నుంచి,టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు.     నివేదిక ప్రకారం, భారత జట్టు 2 వేర్వేరు ఫార్మాట్‌లలో ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. కొంతమంది ఆటగాళ్ళు ఉదయం, మిగిలిన ఆటగాళ్ళు సాయంత్రం టిక్కెట్లు దొరికాయి. వారు వేర్వేరు టైంలలో ఆస్ట్రేలియా విమానాన్ని పట్టుకుంటారని చెప్పారు. టీమ్ ఇండియా ఇక్కడి నుంచి నేరుగా పెర్త్ వెళ్తుంది, అక్కడ అక్టోబర్ 19న భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మొదటి వన్డే మ్యాచ్ జరగనుంది. రిటైర్మెంట్ ఊహాగానాల మధ్య, విరాట్ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 తర్వాత మొదటిసారిగా వన్డే మ్యాచ్ ఆడుతున్నాడు. కొద్ది రోజుల క్రితం చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ ఆస్ట్రేలియా పర్యటన కోసం భారత జట్టును ప్రకటించినప్పుడు, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వన్డే ప్రపంచ కప్ 2027లో ఆడటంపై ఎటువంటి స్పష్టమైన సమాధానం ఇవ్వలేదు. ఈ వన్డే సిరీస్‌కు శు భ్‌మన్‌గిల్ భారత్‌కు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నారు. చాలా కాలం తర్వాత రోహిత్ శర్మ ఈ వన్డే సిరీస్‌లో బ్యాట్స్‌మెన్‌గా కనిపిస్తాడు. గిల్ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం ఇదే మొదటిసారి. ఇటువంటి పరిస్థితిలో 2027 ప్రపంచ కప్ కోసం విరాట్– రోహిత్ పట్ల చీఫ్ సెలెక్టర్ల వైఖరి ఇద్దరు సీనియర్ ఆటగాళ్ల కెరీర్‌కు మంచి సంకేతం కాదని విశ్లేషకులు అంటున్నారు.

## ఆఫ్ఘనిస్తాన్ చేతిలో బంగ్లాదేశ్ చిత్తు

ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ జట్టు బంగ్లాదేశ్‌పై జరిగిన 3 వన్డేల సిరీస్‌లో సంచలన ప్రదర్శన చేసింది. అబుదాబిలో అక్టోబర్ 14న జరిగిన చివరి మ్యాచ్‌లో భారీ తేడాతో గెలిచి, సిరీస్‌ను 3–0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇది ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా 5వ వన్డే సిరీస్ విజయం కావడం విశేషం. చివరి వన్డే మ్యాచ్‌లో బంగ్లాదేశ్ ఏకంగా 200 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. అబుదాబిలో ఈ రికార్డు తేడాతో ఓడిపోవడం బంగ్లాదేశ్‌కు ఇదే మొదటిసారి. ఆఫ్ఘనిస్తాన్‌కు వరుసగా ఐదో వన్డే సిరీస్ విజయాన్ని అందించడంలో ఇబ్రహీం జద్రాన్ కీలక పాత్ర పోషించాడు. ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో జద్రాన్ మొత్తం 213 పరుగులు సాధించాడు. ఈ పరుగులు 71 సగటుతో 14 ఫోర్లు, 3 సిక్సుల సహాయంతో చేశాడు. అయితే, ఈ సిరీస్‌లో జద్రాన్ రెండుసార్లు సెంచరీని కేవలం 5 పరుగుల తేడాతో కోల్పోయాడు. సిరీస్‌లో రెండో, మూడో వన్డేల్లో అతడు 95 పరుగుల ఇన్నింగ్స్ ఆడటం విశేషం. చివరి వన్డేలో, ఇబ్రహీం జద్రాన్ (95 పరుగులు), మహ్మద్ నబీ (62 పరుగులు) అద్భుతంగా ఆడటంతో ఆఫ్ఘనిస్తాన్ జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 293 పరుగులు చేసింది. 294 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లకు ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లు చుక్కలు చూపించారు. ఈ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ జట్టు కేవలం 27.1 ఓవర్లలో 93 పరుగులకే ఆలౌట్ అయింది. ఫలితంగా ఆఫ్ఘనిస్తాన్ 200 పరుగుల భారీ తేడాతో మ్యాచ్‌ను గెలిచి, సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసింది. బంగ్లాదేశ్ పతనాన్ని శాసించిన బౌలర్‌లలో ప్రధానంగా బిలాల్ షామీ ముందున్నాడు. బిలాల్ షామీ 7.1 ఓవర్లలో కేవలం 33 పరుగులు మాత్రమే ఇచ్చి ఏకంగా 5 వికెట్లు పడగొట్టాడు. బంగ్లాదేశ్‌పై వన్డేల్లో 5 వికెట్లు తీసిన మూడో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్‌గా అతడు నిలిచాడు. అతడితో పాటు, స్టార్ స్పిన్నర్ రషీద్ ఖాన్ కూడా 6 ఓవర్లలో 12 పరుగులు మాత్రమే ఇచ్చి 3 వికెట్లు తీసి బంగ్లాదేశ్ పతనాన్ని వేగవంతం చేశాడు. ఆఫ్ఘన్ బౌలర్ల ధాటికి బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకే ఒక్క ఆటగాడు మాత్రమే 10 పరుగులు దాటగలిగాడు.

# నా కొడుక్కి కోహ్లీ అంటే పిచ్చి

బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ అంటే తన కొడుకు తైమూర్‌కు పిచ్చి అని బాలీవుడ్ బ్యూటీ కరీనా కపూర్ తెలిపింది. ఎప్పుడూ కోహ్లీ గురించే అడుగుతాడని, అతని ఫోన్ నంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది. సినిమా స్టార్లు, యాక్టింగ్‌పై తైమూర్ ఏ మాత్రం ఆసక్తి చూపడని, కానీ కోహ్లీ, రోహిత్, లియోనల్ మెస్సీల గురించి మాత్రం తరుచూ అడుగుతుంటాడని కరీనా కపూర్ పేర్కొంది. తాజాగా తన ఆడపడుచు (భర్త సైఫ్ అలీ ఖాన్ సోదరి) సోహా అలీ ఖాన్ నిర్వహించిన పాడ్‌కాస్ట్‌కు హాజరైన కరీనా కపూర్.. తైమూర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తైమూర్‌కు నటనపై ఏ మాత్రం ఆసక్తి లేదని స్పష్టం చేసింది. యాక్టింగ్ క్లాస్‌లో జాయిన్ అవుతావా? అంటే తైమూర్ నో చెప్పేవాడు. ఒకసారి ప్రయత్నించి చూడంటే.. లేదమ్మా.. నేను యాక్టింగ్‌ను ఆస్వాదించలేనని చెప్పేవాడు. అందుకే మేం కూడా వాడిని బలవంతం చేయడం లేదు. తైమూర్.. ఎప్పుడూ నటులు, సినిమా స్టార్లు, మ్యూజిక్ గురించి ఏమీ అడగలేదు. కానీ ప్రతీసారి విరాట్ కోహ్లీ గురించి అడుగుతూ ఉంటాడు. నేను విరాట్ కోహ్లీకి మెసేజ్ చేయవచ్చా..? అతను రిప్లే ఇస్తాడా? నీ దగ్గర కోహ్లీ నెంబర్ ఉందా? అని ప్రశ్నిస్తుంటాడు. కోహ్లీతో పాటు రోహిత్ శర్మ నీకు ఫ్రెండ్సేనా? వాళ్ల బ్యాట్‌ను నాకు గిఫ్ట్‌గా ఇవ్వమని మెసేజ్ చేస్తావా? లియోనల్ మెస్సీ ఫోన్ నెంబర్ నీ దగ్గర ఉందా? అని అడుగుతుండేవాడు. వాళ్ల నెంబర్లు నా దగ్గర లేవని చెప్పేవాడిని. వాటికి సినిమాలు, సినిమా యాక్టర్ల గురించి ఏ మాత్రం తెలియదు. ఎప్పుడూ స్పోర్ట్స్ స్టార్స్ గురించే అడుగుతుంటాడు.' అని కరీనా కపూర్ చెప్పుకొచ్చింది. ఈ కామెంట్స్ నెట్టింట వైరల్ కాగా.. జీన్స్ ఎక్కడి పోతాయని, తాతా మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ వారసత్వాన్ని తైమూర్ కొనసాగిస్తాడేమోనని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు. సైఫ్ అలీ ఖాన్ తండ్రి మన్సూర్ అలీ ఖాన్ టీమిండియా మాజీ కెప్టెన్ అన్న సంగతి తెలిసిందే. టైగర్ పటౌడీ అని అతన్ని ముద్దుగా పిలుచుకునేవారు. భారత్ తరఫున 46 టెస్ట్‌లు ఆడిన మన్సూర్ అలీ ఖాన్ పటౌడీ 6 సెంచరీలు, 16 హాఫ్ సెంచరీలతో 2793 పరుగులు చేశాడు. ఆయన తర్వాత వారసులెవ్వరూ క్రికెట్‌ను కెరీర్‌గా ఎంచుకోలేదు. తైమూర్ .. తాతా వారసత్వాన్ని కొనసాగిస్తాడేమో చూడాలి. కరీనా కపూర్‌ను సైఫ్ అలీ ఖాన్ 2012లో రెండో పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. వీరికి 2016లో తైమూర్ జన్మించగా.. 2021లో జహంగీర్ పుట్టాడు. సైఫ్ అలీ ఖాన్ మొదటి భార్య అమృత సింగ్‌కు ఇబ్రహీం అలీ ఖాన్, సారా అలీ ఖాన్ ఉన్నారు. ఈ ఇద్దరూ సినిమాలనే కెరీర్‌గా ఎంచుకున్నారు.



# విశ్వేజి



## కాఫీ ,టీ... ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదో తెలుసా..?

ప్రపంచవ్యాప్తంగా కోట్ల మందికి ఉదయం లేవగానే కావాల్సింది ఒక కప్పు వేడివేడి పానీయం. కొందరు కాఫీ లేకుండా రోజు మొదలుపెట్టలేరు, మరికొందరు టీ తో రోజుకు శ్రీకారం చుడతారు. అయితే, ఈ రెండు పానీయాల్లో ఆరోగ్యానికి ఏది ఎక్కువ ప్రయోజనకరమైనది? ఈ ప్రశ్న తరచుగా చర్చకు వస్తుంది. రెండింటికీ వాటివైన ప్రత్యేకతలు, ఆరోగ్య ప్రయోజనాలు, కొన్ని పరిమితులు ఉన్నాయి. వాటిని లోతుగా పరిశీలిద్దాం. కాఫీ: కెఫిన్ ఏకాగ్రతను పెంచి, అలసటను తగ్గిస్తుంది. వ్యాయామం చేసే ముందు కాఫీ తాగడం వల్ల శారీరక పనితీరు మెరుగుపడుతుంది.కాఫీలో క్లోరోజెనిక్ యాసిడ్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి.టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్ వ్యాధి, లివర్ వ్యాధులు, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గించడంలో కాఫీ సహాయపడుతుందని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. %ూశ్రీంశీ =ఖుఎ% "మైగ్రేన్ తలనొప్పి వేధిస్తుందా? కారణాలు, లక్షణాలు, నివారణలు ఇవే!" పరిమితులు: సాయంత్రం వేళల్లో లేదా నిద్రకు ముందు కాఫీ తాగితే నిద్రకు భంగం కలగవచ్చు.అధిక కెఫిన్ ఆందోళన, గుండె దడకు కారణం కావచ్చు. కొంతమందికి కాఫీ వల్ల ఎసిడిటీ లేదా కడుపులో మంట రావచ్చు. టీ: టీలో ముఖ్యంగా గ్రీన్ టీ, బ్లాక్ టీలలో ఫ్లేవనాయిడ్లు, కేటెచిన్లు వంటి యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి, ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి, కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయి. థియానిన్ ఒత్తిడిని తగ్గించి, మెదడులో ఆల్ఫా తరంగాలను పెంచి ప్రశాంతతను కలిగిస్తుంది. టీ క్రమం తప్పకుండా తాగడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. టీలోని కొన్ని సమ్మేళనాలు రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పరిమితులు: భోజనంతో పాటు టీ తాగితే శరీరంలో ఐరన్ శోషణకు ఆటంకం కలగవచ్చు. తక్కువ మొత్తంలో ఉన్నప్పటికీ, కొంతమందికి టీలోని కెఫిన్ కూడా నిద్రలేమికి కారణం కావచ్చు. మరి ఏది మంచిది? నిజానికి, ఏది "మంచిది" అనేది మీ వ్యక్తిగత ఆరోగ్య లక్ష్యాలు, సున్నితత్వంపై ఆధారపడి ఉంటుంది.మీరు తక్షణ ఉత్సాహం, ఏకాగ్రత కోరుకుంటే, కాఫీ మంచి ఎంపిక.మీరు ప్రశాంతత, దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు, తక్కువ కెఫిన్ కోరుకుంటే, టీ ఉత్తమమైనది. చివరి మాట: రెండూ కూడా మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ప్రయోజనకరమైనవే. చక్కెర, క్రీములు లేదా పాలు ఎక్కువగా కలపకుండా ఉండటం ముఖ్యం, ఎందుకంటే ఇవి వాటి ఆరోగ్య ప్రయోజనాలను తగ్గించవచ్చు. మీ ఆరోగ్య అవసరాలు, రుచి ప్రాధాన్యతలను బట్టి మీ రోజువారీ పానీయాన్ని ఎంచుకోండి. గుర్తుంచుకోండి, ఆరోగ్యం అనేది కేవలం ఒక పానీయంపై ఆధారపడి ఉండదు, సమతుల్య ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, తగినంత నిద్ర కూడా అవసరం!

## "గ్రీన్ టీ" తో సైడ్? ఎఫెక్ట్స్..!?
# వీరు దూరంగా ఉంటేనే మంచిది..!!



గ్రీన్ టీ. ఇది ఆరోగ్య కరమైనది అందరూ భావిస్తారు. రెగ్యులర్ గా తీసుకునే వారు ఉన్నారు. గ్రీన్ టీ తో మంచి ఎంత ఉందో.. కొందరికి అంత సమస్యలు ఖాయమని తాజా పరిశోధనల ద్వారా వెల్లడి అవుతోంది. అధి కంగా తీసుకోవటం నష్టం చేస్తుందని గుర్తిం చారు. అందులో మందులు తీసుకునే వారు.. కొన్ని అనారోగ్య సమస్యలతో ఉన్నవారు ఈ గ్రీన్ టీని పరిమితంగా తీసుకోవటం మంచిది. మితంగా తీసుకుంటే యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తూ మెలబాలిజం మెరుగు చేస్తుంది. అయితే, అధికంగా తీసుకుంటే మాత్రం ప్రతికూల ప్రభావాలు తప్పవు. గ్రీన్ టీ లో ఔషధ గుణాలు ఉన్నాయనే నమ్మకం ఉంది. అనేక మంది గ్రీన్ టీని ఎక్కువగా వినియో గిస్తూ ఉంటారు. అయితే, ఎక్కువగా గ్రీన్ టీ తీసుకోవటం ద్వారా నిద్రలేమి.. తల నొప్పుల సమస్య లు వస్తాయని చెబుతున్నారు. పరిమితంగా తీసుకున్న వారిలో సమస్యలను తక్కువగా గుర్తించిన ట్లు వెల్లడించారు. రోజుకు ఒకటి లేదా రెండు సార్లు తీసుకునే వారికి సమస్యలు దూరంగా ఉంటా యని పరిశోధకులు వెల్లడించారు. అధిక మోతాదులో తీసుకున్నప్పుడు కాలేయానికి నష్టం కలిగే అవకాశం ఉందని పలు పరిశోధనలో తేలింది. ఇందులో ఉండే కాటెచిన్స్ హెపాటోటాక్సిసిటీకి కారణమవుతుందని నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పేర్కొంది. %ూశ్రీంశీ =ఖుఎ% "ఆ ఒక్క కారణంతోనే పాక్ తో సీజ్ ఫైర్.. ! అమెరికా వెబ్ సైట్ తో జైశంకర్..!" దీని కారణంగా కాలేయ సమస్యలు ఉన్నవారు గ్రీన్ టీ పరిమితంగా తీసుకోవాలని.. వైద్యుల సలహా మేరకే నడుచుకోవటం మంచింది. గ్రీన్ టీలో ఉండే టానిన్లు శరీరంలో యాసిడ్ స్థాయిలను పెంచ టంతో వికారం, మలబద్ధకం, కడుపులో అసౌకర్యం, రక్తపోటు పెరగడం లాంటి సమస్యలు రావొచ్చని నేషనల్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ అధ్యయన నివేదికలో వెల్లడైంది. గ్రీన్ టీ అనేది ఐరన్ శోషణకు ఆటంకం కలిగిస్తుందని, దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకోవడం వల్ల ఐరన్ లోపం రావడంతో పాటు అనీమియాకు దారితీస్తుందని పేర్కొంది. బోలు ఎముకల వ్యాధి ఉన్నవారు గ్రీన్ టీకి దూరంగా ఉండే మంచిదని సూచిస్తు న్నారు. గర్భవతులు గ్రీన్ టీ తాగే ముందు సంబంధిత డాక్టర్లును సంప్రదించడం మంచిదని పేర్కొన్నారు.

## ఫేస్ క్రీములు అవసరం లేదు, ఈ నీళ్లు ఉంటే చాలు..
# మిలమిలా మెరిసిపోతారు అంతే!





చాలా మందికి మండే ఎండలో అందంగా కనిపించాలనే కోరిక ఉంటుంది. అందుకోసం చాలా మంది రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. క్రీములు అని, పేస్ ప్యాక్ అని ఏదేదో ప్రయత్నిస్తుంటారు. కానీ అవేమి సరైన ఫలితాలు ఇవ్వక అందరూ నిరాశకు గురవుతుంటారు. అయితే ఎవరైతే అందం మీద ఎక్కువగా ఆశ ఉంటుందో, అందంగా కనిపించాలనే కోరిక ఉంటుందో వారు రోజ్ వాటర్ వినియోగిస్తే చాలా మంచి ఫలితాలు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ రోజ్ వాటర్ వలన ఎలాంటి ఉపయోగాలు కలుగుతాయి? దానిని ఎలా ఉపయోగించాలి అనేది ఈ స్టోరీలో తెలుసుకుందాం. టోనర్: రోజ్ వాటర్ ఒక అద్భుతమైన టోనర్. ఇది చర్మ రంధ్రాలను శు భ్రపరచడానికి, చర్మం %జూఎ% స్థాయిని సమతుల్యం చేయడానికి, చర్మాన్ని మృదువుగా చేయడానికి సహాయపడుతుంది. సైలెంట్ హార్ట్ ఎటాక్..నొప్పి లేకుండానే చంపేస్తది..మీ గుండె భద్రమో కాదో ఇలా తెలుసుకోండి మాయిశ్చరైజర్: రోజ్ వాటర్ చర్మాన్ని తేమగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇది పొడి చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తుంది. దీంతో చర్మం ఎప్పుడూ తాజాగా, తేమగా కనిపిస్తూ ఉంటుంది. మొటిమలు మరియు మచ్చలు: రోజ్ వాటర్‌లో యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉన్నాయి. ఇవి మొటిమలు మరియు మచ్చలను తగ్గించడంలో సహాయపడతాయి. కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపు: రోజ్ వాటర్ కళ్ళ కింద నల్లటి వలయాలు మరియు వాపును తగ్గించడంలో సహాయపడుతుంది. సన్ బర్న్ మరియు చర్మం చికాకు: రోజ్ వాటర్ సన్ బర్న్, చర్మం చికాకును తగ్గించడంలో సహాయపడుతుంది. జుట్టు సంరక్షణ కోసం జుట్టు కండీషనర్: రోజ్ వాటర్ జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. చుండ్రు నివారణ: రోజ్ వాటర్‌లో యాంటీ ఫంగల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చుండ్రును తగ్గించడంలో సహాయపడతాయి. జుట్టు పెరుగుదల: రోజ్ వాటర్ జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో సహాయపడుతుంది. ఇడ్లీ,దోశ కాదు..మన పూర్వీకులు పొద్దున్నే తిన్నది ఇదే..కొండలను ఢీకొట్టే శక్తి..ఎలా చేసుకోవాలంటే 00:00 రోజ్ వాటర్ మానసిక స్థితిని మెరుగుపరచడానికి మరియు ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. తలనొప్పి ఉపశమనం: రోజ్ వాటర్ తలనొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. నిద్ర నాణ్యతను మెరుగుపరచడం: రోజ్ వాటర్ నిద్ర నాణ్యతను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడం: రోజ్ వాటర్ జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

# మార్కెట్

## ఈవీల ఉత్పత్తికి బ్రేక్!

### చైనా నుంచి ఆగిన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్

న్యూఢిల్లీ : సెమీకండక్టర్ సంక్షో భం నుంచి ఇప్పుడిప్పుడే తేరుకుంటున్న దేశీయ ఆటో పరిశ్రమను మరో ఉపద్రవం ముంచెత్తబోతున్నాదా! ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. తమ దేశంలో లభించే అరుదైన రేర్ ఎర్త్ మ్యాగ్నెట్స్ ఎగుమతులపై చైనా ఆంక్షలు విధించడంతో ప్రపంచవ్యాప్తంగా వీటి సరఫరాకు ఆటంకాలు ఏర్పడ్డాయి. ఈ తాజా పరిణామంతో వాహన ఉత్పత్తిపై తీవ్ర ప్రభావం చూపి భారత్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈవీ విస్తరణ లక్ష్యాలను దెబ్బపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. దేశీయ ఆటోమోటివ్ తయారీదారులు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహన ఉత్పత్తిలో నిమగ్నమైన వారు అరుదైన భూ అయస్కాంతాల కొరత కారణంగా ఈ ఏడాది జూలై నాటికి తమ ఈవీ వాహనాల ఉత్పత్తిని నిలిపివేయక తప్పదని పరిశ్రమ వర్గాలు సూచించాయి.

ఏమిటీ అరుదైన భూ అయస్కాంతం?

అధునాతన వాహనాలు ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ వాహనాలు, హైబ్రిడ్‌లకు అరుదైన భూ అయస్కాంతాలు అత్యంత అవసరం. ఎలక్ట్రిక్ మోటర్లు, బ్రేకింగ్ సిస్టమ్, పవర్ స్టీరింగ్, సమర్థవంతంగా పనిచేయడం కోసం బలమైన ఆయస్కాంత శక్తిపై ఆధారపడే ఇతర సిస్టమ్‌లకు ఈ భూ ఆయస్కాంతం తప్పనిసరి. ప్రస్తుతం ప్రపంచ దేశాలకు 90 శాతానికి పైగా చైనా నుంచే ఇవి సరఫరా అవుతున్నాయి. కొన్ని అరుదైన మిశ్రమ లోహాలు, శాశ్వత ఆయస్కాంతాల ఎగుమతిపై ఈ ఏడాది ఏప్రిల్‌లో చైనా కఠిన నిబంధనలు విధించింది. జాతీయ భద్రతా ఆందోళనల కారణంగా ఈ చర్యలు తీసుకున్నప్పటికీ, అమెరికా విధించిన ప్రతీకార సుంకాలకు ప్రతిస్పందనగా ఈ చర్య తీసుకున్నట్లు స్పష్టమవుతోంది.



## రూ.3వేలు దాటిన యూపీఐ చెల్లింపులపై ఛార్జీలు..?



ప్రస్తుతం ఎక్కడ చూసినా ఆన్‌లైన్ చెల్లింపులే జరుగుతున్నాయి. చిన్న మొత్తం నుంచి పెద్ద మొత్తంలో యూపీఐ ద్వారానే లావాదేవీలు జరుపుతున్నారు. గూగుల్‌పే, ఫోన్ పే, పేటీఎం తదితర యాప్స్ సహాయంతో డిజిటల్ పేమెంట్స్ చేస్తున్నారు. టీ దుకాణంలో రూ.10 పెట్టి ఛాయ్ తాగినా సరే యూపీఐ చేసేస్తున్నారు. ప్రస్తుతం భారతదేశంలో ప్రభుత్వం యూపీఐ డిజిటల్ చెల్లింపులను పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. అయితే, త్వరలోనే యూపీఐ లావాదేవీలపై మర్చెంట్ ఛార్జీల విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపులపై మర్చంట్ డిస్కౌంట్ రేటును తిరిగి ప్రవేశపెట్టే అంశాన్ని కేంద్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. మర్చంట్ టర్నోవర్ కంటే ట్రాన్సాక్షన్ విలువ ఆధారంగానే ఛార్జీలను వసూలు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది. రూ.3 వేల కంటే ఎక్కువ ఉన్న అన్ని యూపీఐ చెల్లింపులపై ఈ ఛార్జీలను విధించే అవకాశం ఉందని తెలుస్తోంది. చిన్న మొత్తాలపై మాత్రం ఎలాంటి ఫీజులు ఉండవని సమాచారం. ప్రస్తుతం ఈ ప్రతిపాదన ప్రధానమంత్రి కార్యాలయం, ఆర్థిక వ్యవహారాల శాఖ, ఆర్థిక సేవల విభాగం ఉన్నతాధికారుల మధ్య చర్చల దశలో ఉన్నట్లు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది.

దేశవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు యూపీఐ, రూపే లావాదేవీలపై అన్ని రకాల ఎండీఆర్ ఛార్జీలను ప్రభుత్వం 2022లో రద్దు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు

యూపీఐ.. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా దీనిని అభివృద్ధి చేసింది. డిజిటల్ పేమెంట్స్‌లో యూపీఐ సరికొత్త విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. ఇక ఈ ఏడాది యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.25.14 లక్షల కోట్ల లావాదేవీలు జరిగినట్లు ఎన్‌పీసీఐ వెల్లడించింది. అంతక్రితం నెలలో జరిగిన రూ.23.94 లక్షల కోట్ల లావాదేవీలతో పోలిస్తే ఐదు శాతం అధికమయ్యాయని తెలిపింది. సంఖ్యపరంగా చూస్తే 1,867.7 కోట్ల లావాదేవీలు జరిపారు. అలాగే ఏప్రిల్ నెలలో ఇది 1,789.3 కోట్ల లావాదేవీలు జరిగాయి. క్రితం ఏడాది ఇదే నెలలో జరిగిన రూ.20.44 లక్షల కోట్ల యూపీఐ లావాదేవీలతో పోలిస్తే మాత్రం 23 శాతం వార్షిక వృద్ధి నమోదైందని పేర్కొంది.

## చాట్‌జీపీటీ సేవల్లో అంతరాయం.. సోషల్ మీడియా ద్వారా యూజర్లు ఫిర్యాదు

ఓపెన్ ఏఐకి చెందిన చాట్‌బాట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. ఫలితంగా భారత్ సహా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది యూజర్లు ఈ సమస్యను ఎదుర్కొన్నారు. దీనిపై యూజర్లు సోషల్ మీడియా ద్వారా ఫిర్యాదులు చేస్తున్నారు. డౌన్‌డిటెక్టర్ ప్రకారం.. స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో సమస్య తలెత్తింది. మధ్యాహ్నం 3:15కి సమస్య గరిష్ఠ స్థాయికి చేరింది. మొబైల్ యాప్, వెబ్ రెండింటిలోనూ ఈ సమస్యను ఎదుర్కొన్నట్లు యూజర్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఏదైనా ప్రశ్నలు వేయగా దాన్ని స్వీకరించేందుకు చాట్ జీపీటీ నిరాకరిస్తోందని, ప్రశ్న తీసుకున్నా త్వరగా స్పందించడం లేదని యూజర్లు పేర్కొంటున్నారు. అంతేకాదు లాగిన్, నెట్‌వర్క్ ఎర్రర్, యాప్ సంబంధిత ఇతర సమస్యలు కూడా ఎదుర్కొంటున్నట్లు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ సమస్యపై ఇప్పటి వరకూ వెయ్యికి పైగా ఫిర్యాదులు వచ్చినట్లు డౌన్‌డిటెక్టర్ తెలిపింది. 'చాట్ జీపీటీ డౌన్' అంటూ యూజర్లు ఎక్స్‌లో పోస్టులు పెడుతున్నారు. దేశంలో 88శాతం మంది వెబ్ సైట్ ద్వారా చాట్ జీపీటీ వినియోగించే వాళ్లు ఫిర్యాదు చేయగా, 8 శాతం మంది మొబైల్ అప్లికేషన్ ఉపయోగించే యూజర్లు ఫిర్యాదు చేశారు. 2022 చివర్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారంగా పని చేసే చాట్‌జీపీటీని ఓపెన్ ఏఐ అందుబాటులోకి తెచ్చింది. ఈ చాట్‌బోట్ సాయంతో యూజర్లు తమకు అవసరమైన ఖచ్చితమైన సమాచారాన్ని సెకన్లలోనే అందుకోవచ్చు.

# ప్రధాని పర్యటన కొత్త అవకాశాలకు ద్వారం

**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం**

**సహచర మంత్రులతో సమీక్షించిన అచ్చన్నాయుడు**



కర్నూలు,అక్టోబర్15 : ప్రధాని పర్యటన రాష్ట్ర అభివృద్ధికి కొత్త అవకాశాల ద్వారమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ప్రజల్లో ఉత్సాహం నింపి సభను చారిత్రాత్మకంగా మార్చాలని పిలుపునిచ్చారు. ప్రధాని పర్యటన ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నూతన దిశా నిర్దేశం అవుతుందని మంత్రిపేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై మంత్రి అచ్చెన్నాయుడు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సహచర మంత్రులు వంగలపూడి అనిత, అనగాని సత్యప్రసాద్, గుమ్మడి సంధ్యారాణి , కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో సమీక్ష జరిపారు. వేదిక, భద్రత, పార్కింగ్, నీటి సదుపాయాలపై చర్చించారు. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ భారీ బహిరంగ సభ ఏర్పాట్లపై చర్చించారు. ప్రతి శాఖ అధికారులు, కూటమి నేతలు సమన్వయంతో పనిచేయాలని సూచనలు చేశారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సక్రమ ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. సభ విజయవంతం కోసం క్షేత్రస్థాయిలో సమర్థ ప్రణాళికలు అమలు చేయాలని తెలిపారు. ప్రధాని మోదీ నేడు ఉమ్మడి కర్నూలు జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 10 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో కర్నూలు ఎయిర్ పోర్టుకు రానున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో సుండిపెంట వెళ్లనున్నారు ప్రధాని. రోడ్డు మార్గంలో శ్రీశైలం భ్రమరాంబ గెస్ట్ హౌస్‌కు చేరుకుంటారు. ఉదయం 11.15 గంటలకు శ్రీశైలం ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లను మోదీ దర్శించుకుంటారు. మధ్యాహ్నం 12.10 శివాజీ మహారాజ్ స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శిస్తారు. అనంతరం సుండిపెంటకు చేరుకొని అక్కడ నుంచి హెలికాప్టర్ లో నేరుగా నన్నూరు రాగ మయూరి గ్రీన్ హిల్స్ హెలిప్యాడ్ కు వస్తారు. మధ్యాహ్నం 2.30 గంటలకు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో ప్రధాని పాల్గొంటారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రధాన మంత్రి బహిరంగ సభ జరగనుంది. సాయంత్రం 4:05 గంటలకు కార్యక్రమం ముగించుకుని కర్నూలు ఎయిర్ పోర్ట్‌కు చేరుకుని అక్కడ నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళతారు.

## నకిలీ మద్యం నివారణకు కఠిన చర్యలు

**మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం**

**ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్**

**మద్యం నాణ్యతపై ప్రతి దుకాణం వద్ద బోర్డులు ఏర్పాటు**

**బార్ లేదా దుకాణాల్లో నిత్యం రిజిస్టర్‌లో లిక్కర్ నమోదు**

**ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు**

అమరావతి,అక్టోబర్15 : రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నాణ్యమైన మద్యం అమ్మేలా కీలక ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు ఇచ్చారు. ఇకపై ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం సీసాపై కోడ్ స్కాన్ చేయాల్సి ఉంటుంది. విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించినట్టు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక బోర్డులు పెట్టాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హోలోగ్రామ్, ప్రామాణికత తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో డైలీ లిక్కర్ రిజిస్టర్ అమలు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది రోజూ మద్యం దుకాణాల్లో ర్యాండమ్‌గా తనిఖీ చేసి, వివరాలను దుకాణంలోని రిజిస్టర్‌లో నమోదు చేయాలి. డిపో నుంచి మద్యం అందాక కనీసం 5 శాతం సీసాలు స్కాన్ చేయాలి. తనిఖీల్లో నకిలీ మద్యం గుర్తిస్తే ఎక్సైజ్ సిబ్బందికి ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం దొరికితే లైసెన్స్ రద్దు చేసి చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. నకిలీ మద్యంపై ఫిర్యాదులకు పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని ఆదేశాలు. ఇచారు. ఫిర్యాదులను 24 గంటల్లో విచారించి నివేదించాలి. ఈ మేరకు రాష్ట్రంలో నకిలీ మద్యం నివారణకు రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు చేపట్టింది. మద్యం దుకాణాలు, బార్లలో నిజమైన, నాణ్యమైన మద్యం అమ్మకాలు జరిగేలా ప్రత్యేక చర్యలు చేపట్టింది. నకిలీ మద్యం నివారణకు పలు నిబంధనలను ఎక్సైజ్ శాఖ అమల్లోకి తీసుకొచ్చింది. ఇకపై ప్రతి మద్యం బాటిల్‌ను క్యూర్ ఆర్ కోడ్ ద్వారా స్కానింగ్ చేశాకే దుకాణం, బార్ యజమానులు అమ్మాలని నిబంధన విధించింది. ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్ ద్వారా మద్యం బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను తప్పని సరిగా స్కాన్ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌ల వద్ద ప్రత్యేకంగా బోర్డులు ప్రదర్శిం చాలని ఆదేశాలు జారీ చేసింది. 'ఇక్కడ విక్రయించే మద్యం క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా నిజమైనది, నాణ్యమైనదని ధృవీకరించాం' అని బోర్డులు పెట్టాలని నిబంధనల్లో తెలిపింది. వినియోగదారులకు విక్రయించే ముందు, అమ్ముతున్న ప్రతి మద్యం బాటిల్ ప్రామాణికతను ధృవీకరించాలని నిబంధన విధించింది ప్రభుత్వం. మద్యం బాటిల్‌పై సీల్, క్యాప్, హోలోగ్రామ్ స్థితి, ప్రామాణికతను తనిఖీ చేయాలని నిబంధనల్లో పేర్కొంది. ప్రతి దుకాణం, బార్‌లో 'డైలీ లిక్కర్ జెన్యునైనెస్ వెరిఫికేషన్ రిజిస్టర్' అమలు చేయాలని ఆదేశించింది. రిజిస్టర్‌లో అమ్మిన మద్యం బ్రాండ్లు, బ్యాచ్ నంబర్,రిజిస్టర్లో నమోదు చేయాలని ఆర్డర్స్ పాస్ చేసింది. క్యూఆర్ కోడ్ తనిఖీ చేసిన సమయం, స్టాంప్, స్టేటస్ ఫలితాలను రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించింది. ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డేటా ద్వారా రియల్ టైమ్ డేటాలో ప్రదర్శించాలని నిబంధన పెట్టారు. ఎక్సైజ్ సిబ్బంది ప్రతి రోజూ మద్యం దుకాణం, బార్లలో ర్యాండం విధానంలో తనిఖీలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. తనిఖీల వివరాలను దుకాణంలోని రిజిస్టర్లో నమోదు చేసి ఎక్సైజ్ అధికారి రోజూ సంతకం చేయాలని పేర్కొంది. డిపో నుంచి మద్యం స్టాక్ అందిన తర్వాత, ప్రతి షాప్, బార్‌లో ప్రతి సరకులోని కనీసం 5 శాతం బాటిళ్లను స్కాన్ చేయాలనే నిబంధనను విధించింది. బ్యాచ్ వెరిఫికేషన్ సర్టిఫికెట్‌పై లైసెన్స్‌దారు సంతకం చేయాలని నిబంధనల్లో పేర్కొంది. సర్టిఫికెట్‌ను డైలీ లిక్కర్ జెన్యూన్‌నెస్ వెరిఫికేషన్ రిజిస్టర్‌లో నమోదు చేయాలని.. తనిఖీల్లో నకిలీ మద్యం కనుక్కుంటే వెంటనే ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. అధికారి లేదా లైసెన్సు దారుడు నకిలీ మద్యంపై ఫిర్యాదు చేయకపోతే నకిలీ మద్యానికి సహకరించడం, నిర్లక్ష్యంగా ఉన్నట్లు గుర్తించాలని తెలిపింది. నకిలీ మద్యం పట్టుబడితే లైసెన్సు రద్దు చేయడం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. నకిలీ మద్యంపై ప్రజలు ఫిర్యాదు చేసేందుకు 24 గంటలు పనిచేసే పర్యవేక్షణ వ్యవస్థ తేవాలని.. కంట్రోల్ రూం, వాట్సప్ హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసి సమర్థంగా నిర్వహించాలని.. ఫిర్యాదులను 24 గంటల్లోనే విచారణ పూర్తి చేసి నివేదిక సమర్పించాలని ఆదేశించింది. తదుపరి చర్యలు తీసుకోవాలని అబ్కారీ శాఖ ఎండీ, ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు.

## గూగుల్ అంటే ఎందుకంత కడుపుమంట

**గూగుల్‌లో కొడితే జగన్ బండారం బయటకొస్తుంది**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి**

నెల్లూరు,అక్టోబర్15 : వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గూగుల్ పై జగన్ మోహన్ రెడ్డి, ఆయన బ్యాచ్‌కు అంత కడుపు మంట ఎందుకని ఫైర్ అయ్యారు. విశాఖకు గూగుల్ రావడాన్ని వైసీపీ తప్ప అందరూ స్వాగతిస్తున్నారని చెప్పుకొచ్చారు. బుధవారం నెల్లూరులో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. గూగుల్‌లో 6093 అని కొడితే జగన్ రెడ్డి జైలు జీవితం మొత్తం బయటకొస్తోందని సోమిరెడ్డి సెటైర్లు గుప్పించారు. గూగుల్ టేకవుట్ టెక్నాలజీ ద్వారా వైఎస్ వివేకానందరెడ్డిని హత్య చేసిన వారిని సీబీఐ గుర్తించిందని తెలిపారు. జగన్ రెడ్డి అండ్ కో గుట్టు రట్టు చేసిందని గూగుల్‌పై కోపం పెంచుకొని ఉంటారని విమర్శించారు. రాజా ఆఫ్ కరప్షన్ అని కొట్టినా జగన్ చరిత్రనే గూగూల్ చూపిస్తోందని ఎద్దేవా చేశారు. తండ్రిని అడ్డుపెట్టుకుని వేల కోట్లు దోపిడీ చేసిన అవినీతి చరిత్ర బయటకు వస్తోందని.. అందుకునే గూగుల్ అంటేనే కడుపు మంటతో జగన్ అండ్ కో రగిలిపోతున్నారని దెప్పిపొడిచారు. రూ.1.33 లక్షల కోట్లతో గూగుల్ ఏపీకి రావడం చాలా గొప్ప విషయమని ఉద్ఘాటించారు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి. మంత్రి నారా లోకేష్ కృషితోనే కొత్త రాష్ట్రమైన ఏపీ ఈ ఘనతను సాధించిందని అభివర్ణించారు. గూగుల్ ఏపీలోకి అడుగు పెట్టడాన్ని వైసీపీ, జగన్ రెడ్డితో పాటు సాక్షి కూడా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఏపీకి ప్రతిష్టాత్మకమైన సంస్థ వస్తుంటే సాక్షి మీడియాలో ఒక్క వార్త కూ?డా లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఇంత కడుపుమంటతో రగిలిపోయే వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారని చెప్పుకోవాల్సి వచ్చినందుకు ఏపీ ప్రజలు చాలా బాధపడుతున్నారని విమర్శించారు. అలాంటి వ్యక్తి మళ్లీ ఏపీకి సీఎం అవుతానని కలలు కనడం మరింత దుర్మార్గమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆక్షేపించారు.

## మతి తప్పి మాట్లాడటం మానుకోవాలి

**వైఎస్ షర్మిలకు బిజెపి నేత యామిని శర్మ హితవు**

విజయవాడ,అక్టోబర్15 : మతి తప్పి మాట్లాడటం మానుకోవాలని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకి బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి సాదినేని యామిని శర్మ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. తెలుసుకుని మాట్లాడితే మంచిదని హితవు పలికారు. జీఎస్‌టి 2.0 అనేది గబ్బర్ సింగ్ ట్యాక్స్ కాదని.. గ్రేట్ సిస్టమ్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్మేషన్ అని అభివర్ణించారు. బుధవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో యామిని శర్మ మీడియాతో మాట్లాడారు. జీఎస్టీ 2.0.. భారత్ ఆర్థిక స్వావలంబనకు పునాది అని ఉద్ఘాటించారు. జీఎస్టీపై షర్మిల మాట్లాడింది అర్థం లేని రాజకీయ పిచ్చి ప్రచారం మాత్రమేనని ధ్వజమెత్తారు. జీఎస్టీ 2.0 సామాన్యులపై పన్ను భారాన్ని తగ్గించి.. చిన్న వ్యాపారాలకు సులభతరం చేస్తూ, రాష్ట్రాలకు మరింత ఆర్థిక స్వాతంత్యం÷-ర ఇస్తోందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్‌కి ఇవి ఎందుకు కనిపించవని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకి అభివృద్ధి కన్నా అబద్దాల మీద రాజకీయాలు చేయడం అలవాటని యామిని శర్మ విమర్శించారు. ప్రత్యేక హోదా పేరు చెప్పి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్‌నేనని ఆరోపించారు. ఉమ్మడి ఆంధప్రదేశ్ రాష్ట్రాన్ని అడ్డగోలుగా విభజించిన కాంగ్రెస్‌కి ప్రత్యేక హోదా గురించి మాట్లాడే హక్కు లేదని ఫైర్ అయ్యారు. కూటమి ప్రభుత్వం ప్రత్యేక అభివృద్ధి హోదాని ఆచరణలో చూపిస్తోందని స్పష్టం చేశారు. కర్నూలులో జరుగబోయే జీఎస్టీ 2.0 ఉత్సవం కేవలం సభ కాదని.. ఇది రాష్ట్ర ఆర్థిక శక్తి పునరుద్ధరణ వేడుక అని అభివర్ణించారు. ఈ సభలో ప్రజలతో కలిసి ఆర్థిక సంస్కరణల సంబురాలు చేయాలని యామిని శర్మ పేర్కొన్నారు.

## బుల్‌డోజర్‌ను అభివృద్ధికి వినియోగిస్తాం

**మంగళగిరిలో హిటాచి షోరూమ్ ప్రారంభించిన లోకేశ్**

అమరావతి,అక్టోబర్15 : మంగళగిరిలో టాటా గ్రూప్‌కు చెందిన హిటాచి షోరూంను మంత్రి నారా లోకేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం బుల్డోజర్లను విధ్వంసానికి వినియోగిస్తే... ప్రజా ప్రభుత్వం అభివృద్ధికి వాడుతోందన్నారు. బుల్డోజర్లతో విధ్వంసమే కాదు మంచి పనులు కూడా చేయవచ్చని చూపించే ప్రభుత్వం ఇది అని వెల్లడించారు. ప్రభుత్వంలో మంగళగిరి నియోజకవర్గం పని అంటే కాదనే వారు లేరన్నారు మంత్రి. ప్రజలు తనకిచ్చిన మెజారిటీతోనే ఎక్కడా లేని అభివృద్ధి పనులు మంగళగిరిలో జరుగుతున్నాయని తెలిపారు. మంగళగిరిలో జెమ్స్ అండ్ జ్యువెల్లరీ పార్క్ అభివృద్ధిపై దృష్టి సారించామని చెప్పారు. టాటా హిటాచీతో పాటు ఇతర అనుబంధ సంస్థలను లక్ష్మీ గ్రూప్ మంగళగిరిలో ఏర్పాటు చేయాలని మంత్రి లోకేష్ కోరారు. రాష్ట్రానికి ఎప్పుడూ లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో పెట్టుబడులు వస్తున్నాయని తెలుగుదేశం సీనియర్ నేత కంభంపాటి రామ్మోహన్ రావు అన్నారు. యువతను ఆదుకునే దిశగా రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందని తెలిపారు. ఎన్టీఆర్ ఇచ్చిన ప్రోత్సాహంతోనే లక్ష్మీ గ్రూప్ విస్తరించి 6 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వెల్లడించారు. టాటాతో పాటు హుండాయ్ షో రూమ్‌లను లక్ష్మీ గ్రూప్ నిర్వహిస్తోందని కంభంపాటి రామ్మోహన్ పేర్కొన్నారు.

# గూగుల్ రాకతో మారనున్న విశాఖ

**దీని పెటటుబడులతో లక్ష మందికి పైగా ఉపాధి**

**ఎఐకి సంబంధించి అనేక కంపెనీలు రాక**

**చరిత్ర సృష్టించడం చంద్రబాబుకే సాధ్యం**

**మీడియాతో ఐటిశృాఖ మంత్రి లోకేశ్ వెల్లడి**

అమరావతి,అక్టోబర్15 : గతంలో మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ రూపురేఖలు మార్చిందని.. ఇప్పుడు గూగుల్ పెట్టుబడులతో విశాఖ రూపురేఖలు మారబోతున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు.గూగుల్ పెట్టుబడితో లక్ష మందికి పైగా ఉపాధి అవకాశాలు కలగనున్నాయని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేవలం డేటా సెంటర్ మాత్రమే కాదు.. ఏఐకి సంబంధించిన అనేక కంపెనీలు విశాఖకు వస్తున్నాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కింద రాష్ట్రానికి పరిశ్రమలు తరలివస్తున్నాయి. చరిత్ర సృష్టించాలన్నా.. తిరగరాయాలన్నా చంద్రబాబుతోనే సాధ్యం. ఆనాడు కియా ఏర్పాటుతో చరిత్ర సృష్టించాం. విశాఖలో గూగుల్ 15 బిలియన్ డాలర్ల భారీ పెట్టుబడి పెడుతోంది. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు అతిపెద్ద విజయం. నవంబర్‌లో మరిన్ని శుభవార్తలు ఉంటాయి. వైకాపా పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. డేటా సెంటర్ అంటే ఏంటో గతంలో పనిచేసిన మంత్రికి తెలుసా? నవంబర్ నుంచి విద్యుత్ ఛార్జీలు యూనిట్‌కు 13 పైసలు తగ్గేలా చర్యలు తీసుకుంటాం అని నారా లోకేశ్ తెలిపారు. సెప్టెంబర్ 2024లో గూగుల్ ప్రతినిధులు విశాఖ వచ్చినప్పుడు వారితో సమావేశమయ్యాను. వారికి డేటా సెంటర్ స్థలాన్ని చూపించాం. ఇది జరిగిన నెల రోజుల్లో యూఎస్ వెళ్లి గూగుల్ క్లౌడ్ నాయకత్వాన్ని కలిశా. నవంబర్‌లో గూగుల్ ప్రతినిధులు సీఎంను కలిశారు. ఇదే అంశంపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు అనేకసార్లు భేటీ అయ్యారు. అనేక చర్చల తర్వాత ఇంత పెద్ద పెట్టుబడి సాధ్యమైంది. భారీ పెట్టుబడులపై అన్ని చోట్లా చర్చలు జరుగుతున్నాయన్నారు. ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని.. అభివృద్ధి వికేంద్రీకరణ మా లక్ష్యం. అనంతపురం, కర్నూలుకు పంప్డ్ స్టోరేజ్, సిమెంట్ ఫ్యాక్టరీలు వస్తున్నాయి. చిత్తూరు, కడపలో ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చరింగ్ ఎకో సిస్టమ్‌ను తీర్చిదిద్దుతున్నాం. శ్రీసిటీ గ్రేటర్ ఎకోసిస్టమ్‌లో అనేక పెట్టుబడులు తీసుకొస్తున్నాం. డైకెన్, బ్లూస్టార్, ఎల్జీ పెట్టుబడులు పెరుగుతున్నాయి. ప్రకాశం జిల్లాలో రిలయన్స్ ఇండస్ట్రీస్ పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతోంది. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటింగ్ తీసుకొస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. ఉత్తరాంధ్రలో టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు పెట్టుబడులు పెడుతున్నాయి. అన్ని ప్రాంతాలను సమగ్ర అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాం అని వివరించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో ఏపీ ప్రథమ స్థానంలో ఉంది. ఎంవోయూలపై సంతకాలు కాదు.. ఆచరణలో చేసి చూపిస్తున్నాం. 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఐటీ రంగంలోనే 5 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఛాలెంజ్‌గా తీసుకున్నాం. ఏ ఒక్క కంపెనీ కూడా మన రాష్ట్రం నుంచి వెళ్లే పరిస్థితి రాదు. గత ఐదేళ్లలో ఏపీలో విధ్వంసం జరిగింది. అన్ని రాష్ట్రాల్లో డబుల్ ఇంజిన్ సర్కార్లు ఉన్నాయి.. ఏపీలో మాత్రం డబుల్ ఇంజిన్ బు÷-లలెట్ ట్రైన్ ఉంది. ఢిల్లీలో ప్రధాని మోదీ, ఏపీలో సీఎం చంద్రబాబు కలిసి పనిచేయడం వల్లే ఇది సాధ్యమైందన్నారు.



## కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే ..

**కూటమి ప్రభుత్వంలో అద్భుతమైన అభివృద్ధి**

**కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర భేటీ**

విజయవాడ,అక్టోబర్15 : కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతోందని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. వైకాపా నేతలు రాష్ట్రంలో అస్థిరత తీసుకురావాలని చూస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు అన్నీ కృష్ణా జిల్లా నుంచే జరగడం దురదృష్టకరమన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలతో మంత్రి కొల్లు రవీంద్ర సమావేశమయ్యారు. నకిలీ మద్యం కేసు, జిల్లాలో తాజా రాజకీయ పరిణామాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. అన్ని మద్యం దుకాణాల వద్ద లిక్కర్ చెకింగ్ డివైజ్ పెడుతున్నామని, సామాన్యుడు కూడా తనిఖీ చేసుకోవచ్చన్నారు. సహజ మరణాలను కూడా లిక్కర్ మరణాలుగా చూపించి.. ప్రజలను భయాందోళనలకు గురిచేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ జే బ్రాండ్స్ పెట్టి నకిలీ మద్యంతో దోపిడీ చేశారని ఏపీఎస్ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుంటే.. వైకాపా దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ మద్యం కేసులో నిందితుడు అద్దేపల్లి జనార్దనరావు జైల్లో ఉండగా.. జోగి రమేశ్ పేరు చెబుతాడని ఎలా తెలుసని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ప్రశ్నించారు. జోగి రమేశ్ తన సొంత సామాజికవర్గం వారి దగ్గర డబ్బులు తీసుకుని షిఫ్ట్ ఆపరేటర్ ఉద్యోగాలు ఇప్పించాడని ఆరోపించారు. పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, విజయవాడ తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, సీనియర్ నేత నెట్టెం రఘురాం తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

## గూగుల్ సెంటర్ రాకపై హర్షం

**బైక్ ర్యాలీ నిర్వహించిన టిడిపి నేతలు**

విశాఖపట్టణం,అక్టోబర్15 : విశాఖ జిల్లాలోని ఆనందపురం మండలం తరులవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేస్తూ తెదేపా నాయకులు బుధవారం బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ మేరకు ఆనందపురం కూడలి నుంచి తర్లివాడ గ్రామం వరకు ద్విచక్ర వాహనాలతో ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు కుమారుడు గంటా రవితేజ పాల్గొని ప్రారంభించారు. ర్యాలీ అనంతరం ఆయన మాట్లాడుతూ.. గూగుల్ డేటా సెంటర్ ద్వారా సుమారు రూ. 55 వేల కోట్ల పెట్టుబడులు తర్లవాడలో పెట్టనున్నారని పేర్కొన్నారు. దీంతో భీమిలి నియోజకవర్గం దిశ దశ మారనున్నట్లు పేర్కొన్నారు. తరులవాడలో డేటా సెంటర్ ఏర్పాటు కోసం 200 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందన్నారు. ఇందుకోసం స్వచ్ఛందంగా భూములు ఇచ్చిన రైతులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ ర్యాలీలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ప్రధాని రాక కోసం రవాణా ఏర్పాట్లు

**బస్సుల సమీకరణపై మంత్రుల సమీక్ష**


కర్నూలు,అక్టోబర్15 : ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో జరుగుతున్న ఏర్పాట్లపై ఏపీ మంత్రులు సమీక్షించారు. కర్నూలులోని ఓ ప్రైవేటు హోటల్‌లో రవాణాశాఖ అధికారులతో మంత్రులు నారాయణ, బీసీ జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సమావేశమయ్యారు. బస్సుల ఫిట్‌నెస్, సభా ప్రాంగణంలో పార్కింగ్ ఏర్పాట్లు, సభకు భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది లేకుండా పికప్, డ్రాపింగ్ వంటి అంశాలపై దృష్టిసారించాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా సకాలంలో సభావేదికకు బస్సులు చేరుకునేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీ మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, కర్నూలు రీజినల్ ఆర్టీసీ ఛైర్మన్ నాగరాజు, రవాణాశాఖ అధికారులు పాల్గొన్నారు

## ప్రధాని పర్యటనలో అప్రమత్తంగా ఉండాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**పోలీస్ అధికారులకు డిజిపి హరీష్ గుప్తా ఆదేశాలు**

కర్నూలు,అక్టోబర్15 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ కర్నూలు జిల్లా పర్యటనలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. పోలీసు అధికారులు ప్రణాళిక ప్రకారం సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సందర్భంగా ట్రాఫిక్ అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. ప్రధాని మోదీ పర్యటనపై కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఇవాళ(బుధవారం) సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అడిషనల్ డీజీ ఎన్.మధుసూదన్ రెడ్డి, ఐజీ శ్రీకాంత్, డీఐజీలు కోయ ప్రవీణ్, గోపీనాథ్ జెట్టి, సెంథిల్ కుమార్, సత్యయేసు బాబు, ఫక్కీరప్ప కాగినెల్లి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పాల్గొన్నారు. ప్రధాని మోదీ పర్యటనలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యల ఏర్పాట్లపై డీజీపీ పలు సూచనలు చేశారు. ఎవరికీ ఇబ్బందులు కలుగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు. ప్రధాని పర్యటనలో ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశర చేశారు. ప్రధాని పర్యటన సాఫీగా, ప్రశాంతంగా జరిగేలా గట్టి చర్యలు చేపట్టాలని ఆజ్ఞాపించారు. సామాన్య ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.



# టీవీ షోలో పెళ్లి చేసుకున్న అవికాపై విమర్శలు

## ఇవి వస్తాయని ముందే తెలుసన్న నటి

చిన్నారి పెళ్లికూతురు'గా విశేష గుర్తింపుపొందిన నటి అవికా గోర్ ఇటీవలే తన ప్రియుడు మిళింద్ చద్వానీని పెళ్లాడిన విషయం తెలిసిందే. అయితే, ఆమె ఓ టీవీ రియాలిటీ షోలో పెళ్లి చేసుకోవడంతో పలు విమర్శలు ఎదురయ్యాయి. ఆమె వెడ్డింగ్ లుక్‌పై కూడా నెట్టింట ట్రోల్స్ వచ్చాయి. తాజాగా దీనిపై ఈ జంట ఘాటుగా స్పందించింది. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనేది తనకు చిన్నప్పటి కోరిక అని అవికా అన్నారు. తన నిర్ణయం సరైనదేనని చెప్పారు. టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవాలనే నిర్ణయాన్ని మిళింద్‌కు తెలిపినప్పుడు తను అంగీకరించాడు. ప్రజలు విమర్శిస్తారని ముందే చెప్పాడు. డబ్బు కోసమే అలా చేస్తున్నామని విమర్శలు వస్తాయని తెలిపాడు. కానీ, నా నిర్ణయంపై మేమిద్దరం సంతోషంగానే ఉన్నాం. మిళింద్ అంగీకరించడమే నాకు ముఖ్యం. ప్రజల గురించి పట్టించుకోను. ఇక నా పెళ్లి తంతు మొత్తం సంప్రదాయంగా జరిగింది. అందుకే కొందరు నా వెడ్డింగ్ లుక్‌పై ట్రోల్స్ చేస్తున్నారు. ఒకవేళ ఈ ట్రోల్స్ నా భర్త లుక్స్‌పై వచ్చిఉంటే నేను బాధపడేదాన్ని.. ఎందుకంటే ఆయన లుక్‌ను నేను డిజైన్ చేశాను. అలా రానందుకు ఆనందంగా ఉందని అవికా అన్నారు. ఇక టీవీ కార్యక్రమంలో పెళ్లి చేసుకోవడంపై వచ్చిన విమర్శలను ఉద్దేశిస్తూ.. అవికా భర్త మిళింద్ మాట్లాడారు. ఈరోజుల్లో కనీసం 50 మంది ఫొటోగ్రాఫర్లు, వీడియో రికార్డు చేసేవారు లేకుండా ఏ పెళ్లి జరగడం లేదన్నారు. అందరి పెళ్లిళ్లలో ఇలాంటివి కామన్ అన్నారు. అవికా మంచి ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఇక ఓ హిందీ రియాలిటీ షోలో సెప్టెంబర్ 30న వీరి వివాహం జరిగిన విషయం తెలిసిందే.






# మహాభారత్ కర్ణుడు పంకజ్ ధీరజ్ మృతి

ప్రముఖ దర్శక, నిర్మాత బి.ఆర్. చోప్రా తెరకెక్కించిన బుల్లితెర ధారావాహిక 'మహాభారత్'లో కర్ణుడి పాత్రను పోషించిన పంకజ్ ధీర్ (68) కాన్సర్ తో బుధవారం కన్నుమూశారు. భారతీయ టెలివిజన్ రంగంలో పంకజ్ ధీర్ కు మంచి గుర్తింపు ఉంది. 'మహాభారత్' సీరియల్ లో కర్ణుడి పాత్రతో ప్రతి ఒక్కరికీ చేరువైన పంకజ్ 'మహా భారత్' తర్వాత 'చంద్రకాంత, ది గ్రేట్ మరాఠా, యుగ్, బధో బాహు'లో నటించారు. అలానే హిందీ చిత్రాలు 'సడక్, సోల్జర్, బాద్ షా' లో యాక్ట్ చేశారు. నటుడిగానే కాకుండా సినిమా రంగంలో ఎంటర్ పెన్యూర్ గానూ తన సత్తా చాటే ప్రయత్నం చేశారు పంకజ్ ధీర్. 2006లో ముంబైలోని జోగేశ్వరి లో తన సోదరుడు సట్లుజ్ ధీర్ తో కలిసి విశగే స్టూడియోజ్ ను ఏర్పాటు చేశారు. అలానే 2010లో మహాభారత్ లోని తన తోటి నటుడు గుఫీ పెయింటర్ తో కలిసి అభినయ్ యాక్టింగ్ అకాడమిని ప్రారంభించారు. పంకజ్ ధీర్ కుమారుడు నికితిన్ ధీర్ కూడా నటుడే కావడం విశేషం. అతను 'చెన్నయ్ ఎక్స్ ప్రెస్, షేర్షా ' వంటి చిత్రాలలో నటించాడు. టీవీ నటి క్రతికా సెంగర్ ను వివాహం చేసుకున్నాడు.







# శ్రీకమల్ కొత్త సినిమా కత్తిలాంటి కుర్రాడు


ప్రముఖ దర్శకుడు విజయ్ భాస్కర్ తనయుడు శ్రీకమల్ ప్రస్తుతం తెలుగులో హీరోగా నటిస్తున్నాడు. అతని తొలి చిత్రం 'జిలేబీ' 2023లో విడుదలైంది. విశేషం ఏమంటే... ఈ సినిమాను విజయ్ భాస్కరే డైరెక్ట్ చేశారు. జీవిత, రాజశేఖర్ కుమార్తె శివానీ ఇందులో హీరోయిన్. గుంటూరు రామకృష్ణ, అంజు అస్రాని ఈ సినిమా నిర్మించారు. ఇది మలయాళ చిత్రం 'అది కప్యారే కూటమణి' సినిమాకు రీమేక్. అయితే ఈ సినిమా విడుదల సమయంలో ఇక్కట్లు పడ్డారు నిర్మాతలు. తన కొడుకు నటించిన తొలి చిత్రం విడుదలకు సమస్యలు రావడంతో విజయ్ భాస్కర్ అతనితో రెండో సినిమా చేస్తూ దాన్ని ఆయనే నిర్మించారు. అదే 'ఉషా పరిణయం' . శ్రీకమల్ ఫస్ట్ మూవీ 'జిలేబీ' 2023 ఆగస్ట్ నెలాఖరులో విడుదలైతే, సరిగ్గా యేడాది తర్వాత అదే ఆగస్ట్ నెలలో 'ఉషా పరిణయం' మూవీ రిలీజ్ అయ్యింది. ఈ సినిమా కూడా ఆశించిన స్థాయిలో ఆడలేదు. ఈ మూవీతో తన్వీ ఆకాంక్ష హీరోయిన్ గా పరిచయం అయ్యింది. ఈ సినిమాను తాము క్వాలిటీతో తీసినా... విడుదల సమయంలో అనుకోని సమస్యలు ఎదురయ్యాయని, వేరే సినిమాలతో పోటీ పడటం ఇష్టం లేక తాము తమ చిత్రాన్ని వాయిదా వేసుకుంటే... అదే రోజుకు మరో పది, పన్నెండు సినిమాలు వచ్చేయని దర్శక నిర్మాత విజయ భాస్కర్ తెలిపారు. 'ఉషాపరిణయం' మూవీ గురించి ఇటీవల ఆయన మాట్లాడుతూ, 'మా అబ్బాయి శ్రీకమల్ ను హీరోగా నిలబెట్టాలని, నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టాలని 'ఉషా పరిణయం' సినిమాను సొంతంగా తీశాం. దాని ద్వారా ఎంత నష్టపోయామనే విషయాన్ని పక్కన పెడితే... మా ప్రధాన లక్ష్యం ఏదైతే ఉందో దానిని ఒక మేరకు నెరవేర్చగలిగాం. ఆ సినిమా శ్రీకమల్ కు నటుడిగా మంచి గుర్తింపు తెచ్చిపెట్టింది. రాబోయే రోజుల్లో నటుడిగా అతను ఏమిటనేది ఎవరైనా బేరీజు వేసుకోవాలంటే ఆ సినిమా చూడొచ్చు. ఆ మేరకు మేం సక్సెస్ అయ్యాం' అని అన్నారు. ఇప్పుడు అదే ఉత్సాహంతో తన కుమారుడు శ్రీకమల్ తోనే 'కత్తిలాంటి కుర్రాడు' అనే సినిమాను తన దర్శకత్వంలోనే తీయబోతున్నట్టు కె. విజయ భాస్కర్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని చెప్పారు.



# శర్వానంద్‌తో శ్రీను వైట్ల తదుపరి మూవీ

శ్రీను వైట్ల ఒకప్పుడు తెలుగులో క్రేజీయెస్ట్ డైరెక్టర్. యువ కథానాయకులతోనే కాదు స్టార్ హీరోలతోనూ సినిమాలు చేసి తన సత్తాను చాటుకున్నారు. శ్రీను వైట్ల దర్శకత్వం వహించిన కొన్ని సినిమాలు బ్లాక్ బస్టర్ సక్సెస్ ను అందుకున్నాయి. అయితే... 2011లో వచ్చిన 'దూకుడు' తర్వాత మళ్ళీ శ్రీను వైట్ల ఆ స్థాయి విజయాన్ని అందుకోలేకపోయారు. అంతేకాదు... 2018లో వచ్చిన 'అమర్ అక్బర్ ఆంథోని' సినిమా తర్వాత ఆయన ఏకంగా ఐదేళ్ళు దర్శకత్వానికి దూరంగా ఉండాల్సి వచ్చింది. ఇక గత యేడాది 'విశ్వం' సినిమాతో మళ్ళీ లైమ్ లైట్ లోకి వచ్చిన శ్రీను వైట్ల... ఆ తర్వాత ఎట్టకేలకు ఓ ప్రాజెక్ట్ ను సెట్ చేయగలిగాడు. 'ఢీ' సినిమా తర్వాత దానికి సీక్వెల్ గా మంచు విష్ణుతోనే శ్రీను వైట్ల సినిమా చేస్తాడనే ప్రకటన వచ్చింది. కానీ అది పట్టాలెక్కలేదు. ఈ లోగా గోపీచంద్ హీరోగా 'విశ్వం' సినిమాను శ్రీను వైట్ల తెరకెక్కించాడు. ఇది థియేటర్లలో పెద్దంత ఆడకపోయినా... ఓటీటీలో బాగానే వీక్షకులను మెప్పించింది. అప్పటి నుండి మరో సినిమాను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడు. ఆ మధ్య నితిన్ హీరోగా శ్రీను వైట్ల ఓ సినిమా చేయబోతున్నాడనే ప్రచారం జరిగింది. అయితే ఇప్పుడు శర్వానంద్ తో శ్రీను వైట్ల ప్రాజెక్ట్ లాక్ అయ్యిందని తెలుస్తోంది. 'విశ్వం'కు రచన చేసిన నందు ఈ సినిమాకూ వర్క్ చేస్తున్నాడని అంటున్నారు. శ్రీను వైట్ల చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఈ సినిమా చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడట. దాంతో మిగిలిన నటీనటులు, టెక్నీషియన్స్ ను సెట్ చేసే పనిలో శ్రీను వైట్ల ఉన్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ అతి త్వరలోనే అధికారిక ప్రకటన చేస్తుందని, వచ్చే యేడాది ప్రారంభంలో ఇది సెట్స్ పైకి వెళుతుందని అంటున్నారు. మరి శర్వా – శ్రీను వైట్ల తొలి కాంబినేషన్ లో రాబోతున్న ఈ సినిమాతో మరోసారి వీరిద్దరూ సక్సెస్ ట్రాక్ ఎక్కుతారేమో చూడాలి.




# శివలో చైనులాగే సీన్ అద్భుతం

కొన్ని సినిమాలు మన మనసుల్లో చెరగని ముద్ర వేస్తాయి. రామ్‌గోపాల్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'శివ' అలాంటి సినిమానే అని ప్రముఖ ఫిల్మ్ మేకర్ అశుతోష్ గోవారికర్ అన్నారు. ముఖ్యంగా సినిమా ప్రారంభ సన్నివేశాలు, హీరో నాగార్జున నటన, సైకిల్ చైన్ లాగే సీన్‌లు అద్భుతంగా ఉన్నాయని ప్రశంసించారు. నవంబర్ 14న 'శివ' రీరిలీజ్ కానున్న సందర్భంగా సినిమాపై అశుతోష్ గోవారికర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఇందులో నాగార్జున నటన అదుర్స్.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com